
www.suryaa.news
# ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
వెల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 28 మే 2025 సంపుటి: 01, సంచిక : 24
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు..

మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్: మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## వాయుసేనకు నూతన శక్తి!

- ఐదో తరం యుద్ధవిమానం తయారీలో ముందడుగు
- 'అమ్కా' ప్రాజెక్టు 'ఎగ్జిక్యూషన్ నమూనా'కు రక్షణ శాఖ ఆమోదం
- దేశీయ పరిజ్ఞానానికి పెద్దపీట

3



## వచ్చే నెలలో మంచి వర్షాలే

- సాధారణం కంటే అధిక వర్షపాతం: ఐఎండీ
- ఈశాన్య, వాయవ్య, దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే వర్షపాతం నమోదు కావొచ్చు
- ఈశాన్యం, వాయవ్య ప్రాంతాలు మినహా దేశమంతటా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం

## ఎస్ఎల్‌బీసీలో టీబీఎంతో తవ్వకాలు అసాధ్యం

2


# కల్తీలు, బ్లాక్‌మార్కెటింగ్‌పై ఉక్కుపాదం

- ధాన్యం మొత్తం కొంటాం
- రైతులెవరూ ఆందోళన చెందవద్దు
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాలి
- జూన్ 3-20 వరకు 3వ దశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్లకు సకాలంలో ఉచిత ఇసుక
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం
- మంత్రులు రేపు, ఎల్లుండి జిల్లాల్లో పర్యటించాలి
- ఈ అంశాలపై 1 నాటికి సమగ్ర నివేదికలివ్వాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్



హైదరాబాద్

"ఈ ఏడాది దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో 2.75 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ఇది మన రైతులు సాధించిన విజయం. ఇందులో భాగస్వామ్యమైన వ్యవసాయ శాఖ, పౌర సరఫరా విభాగాల అధికారులకు అభినందనలు. కలెక్టర్లు ధాన్యం సేకరణను నిరంతరం పర్యవేక్షించాలి. అవసరమైతే స్థానికంగా గోదాములు అద్దెకు తీసుకోవాలి. ఎక్కడైనా మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలి" యాసంగిలో రైతులు పండించిన ధాన్యం మొత్తాన్నీ కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ విషయంలో అన్నదాతలు - మిగతా2లో



## ఆ ఉగ్రవాద ముల్లును తొలగించాల్సిన సమయం వచ్చింది

- గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశా
- ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదు
- ప్రతి భారతీయుడి హృదయంలో ఉంది
- పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక 'పరోక్ష యుద్ధం'గా వినియోగించుకుంటోంది
- కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమే
- ప్రధాని నరేంద్ర మోదీ

3



## తెలంగాణకు ముగ్గురు జడ్జీలు

- రాష్ట్ర హైకోర్టుకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ లలిత, జస్టిస్ సుమలత
- ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్ కలకత్తా హైకోర్టుకు బదిలీ
- కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

2

## పన్ను ఎగవేతపై పక్కాగా విశ్లేషణ

- అయకార్ భవన్‌లో 'డయల్'ల్యాబ్ ఏర్పాటుచేసిన సీబీడీటీ
- సీజ్ చేసిన పెన్‌డ్రైవ్స్, హార్డ్‌డిస్క్‌ల విశ్లేషణలో కీలకం
- ఢిల్లీ, ముంబై తర్వాత హైదరాబాద్‌లోనే ఈ సౌకర్యం

2




# విచారణకు ఓకే



- కాళేశ్వరం కమిషన్ ఎదుటకు కేసీఆర్
- 5న హాజరు కావాలని నిర్ణయం
- ఇప్పటికే దీనిపై హరీశ్, కేటీఆర్‌లతో భేటీలు
- విచారణకు వెళ్లిన ఇంజనీర్లతోనూ..
- ప్రశ్నలు ఎదుర్కొనేందుకు సమాచార సేకరణ
- 9న హాజరవనున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్

ఉత్కంఠకు తెరపడింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణుల సూచనలు, సలహాల అనంతరం జూన్ ఐదో తేదీన విచారణకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. జూన్ 9న విచారణకు హాజరవుతానని ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు.- మిగతా2లో




## క్లాసులు డుమ్మా కొడితే ఇంటికే

- కోర్సులు మధ్యలో వదిలేస్తే స్టూడెంట్ వీసా రద్దు
- మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉండదు
- వీసా నిబంధనలకు విదేశీ విద్యార్థులు కట్టుబడి ఉండాలి
- భారత్‌లోని యూఎస్ ఎంబసీ సూచన

3

## హస్తం గూటికి చేరేందుకు కవిత యత్నాలు



- మధ్యవర్తి ద్వారా అధిష్ఠానంతో సంప్రదింపులు
- సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ దృష్టికి తెచ్చిన అధిష్ఠానం
- ప్రస్తుత పరిస్థితుల్లో వద్దని కాంగ్రెస్ నేతల నిర్ణయం
- కేసీఆర్ కుటుంబ కలహాలకు కాంగ్రెస్ కారణమన్న
- తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళతాయని అభిప్రాయం
- కారు దిగి చేయి అందుకునేందుకు ఎమ్మెల్యేల పావులు
- కవిత బాటలో ఆ పార్టీని ఇప్పుడే వీడాలని యోచన
- వారిలో అత్యధికులు గ్రేటర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే!
- లేఖలు, లీకుల కలకలంతోపాటు భవిష్యత్తు కారణమే
- అదే సమయంలో, సొంత అడుగుల దిశగా కవిత

2



## మంద కృష్ణకు పద్మశ్రీ ప్రదానం

2

# కల్తీలు, బ్లాక్‌మార్కెటింగ్‌పై ఉక్కుపాదం

-మొదటిపేజీ తరువాయి

ఆందోళనపడొద్దని సూచించారు. ఈ ఏడాది రుతుపవనాలు 15 రోజులు ముందుగానే రాష్ట్రంలోకి వచ్చాయని, దీనికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధాన్యం సకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగు అంశాలపై సమీక్షించారు. ముందస్తు వానల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖను సీఎం ఆదేశించారు. ఏజెన్సీ, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**కేసులు పెట్టేందుకు వెనుకాడొద్దు..**

"గతంలో ఎన్నడూ లేనంత ధాన్యాన్ని ప్రభుత్వం ఈసారి యాసంగిలో కొనుగోలు చేసింది. గతేడాది 42 లక్షల టన్నులు కొంటే.. ఈసారి ఇప్పటికే 64.50 లక్షల టన్నులు కొనుగోలు చేశాం. రైతులకు 48 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నాం. ఈ సీజన్లో ఇప్పటికే రూ.12,184 కోట్లు చెల్లించాం. ముందస్తు వానలతో అక్కడక్కడా ధాన్యం సేకరణకు ఆటంకం కలిగింది. సుమారు 4-5 లక్షల టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉంది. ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి" అని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. 21 జిల్లాల్లో ధాన్యం సేకరణ విజయవంతంగా జరిగిందని, మరో 12 జిల్లాల్లో అక్కడక్కడా ఆందోళనలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళితే సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను వెల్లడించాలని, వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలని ఆదేశించారు.

**విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉండాలి..**



ఈసారి వానాకాలం సీజన్ ముందుగానే వచ్చిందని, రాష్ట్రంలో ఇప్పటికే 29 శాతం అధిక వర్షపాతం నమోదైందని సీఎం చెప్పారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర సిద్ధంగా ఉన్నాయా, లేదా అన్నది ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ఈ అంశంపై పర్యవేక్షణ కోసం ఇక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు.

**జూన్ 3 నుంచి మూడో దశ రెవెన్యూ సదస్సులు..**

పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న భూభారతిని త్వరలోనే రాష్ట్రమంతా అమలు చేస్తామని రేవంత్ తెలిపారు. భూభారతిని ప్రజలకు చేరువ చేయాలని, రైతుల సమస్యలకు పరిష్కారం సూచించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్రమంతటా మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు.

**ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక కూపన్లు..**

ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు సిద్ధం చేయాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవో, కార్మిక అధికారితోపాటు స్వయం సహాయక సంఘం సభ్యులతో ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని.. మేస్త్రీల చార్జీలు, కంకర ధరలను కట్టడి చేసే బాధ్యతను ఈ కమిటీలు చేపడతాయని తెలిపారు. లబ్ధిదారులకు ఉచిత ఇసుక కూపన్లను సకాలంలో అందించాలని ఆదేశించారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల కోసం ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ యువవికాసం ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు.

**ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..**

బుధ, గురువారాల్లో జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు ఆయా జిల్లాల్లో పర్యటించాలని సీఎం సూచించారు. ధాన్యం సేకరణ, రెవెన్యూ సదస్సులు, వానాకాలం పంటల సాగు ప్రణాళికపై కలెక్టర్లతో సమీక్షించాలని చెప్పారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 1 నాటికి ఈ అంశాలన్నింటితో పూర్తి నివేదికలను అందించాలని మంత్రులు, కలెక్టర్లకు సూచించారు.

**వానలపై అప్రమత్తంగా ఉండండి**

రాష్ట్రవ్యాప్తంగా వానలు పడుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు.

# హస్తం గూటికి చేరేందుకు కవిత యత్నాలు

హైదరాబాద్

కేసీఆర్‌కు లేఖాస్త్రం సంధించి ధిక్కార స్వరం వినిపించిన ఆయన తనయ కవిత కాంగ్రెస్ అధిష్ఠానంతో రాయబారం నడిపారా!? ఆ పార్టీలో చేరేందుకు ప్రయత్నం చేశారా!? ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం అందుకు 'నో' చెప్పిందా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు! లేఖలు, లీకుల ద్వారా బీఆర్ఎస్‌లో కలకలం నెలకొన్న సమయంలోనే.. ఓ మధ్యవర్తి ద్వారా ఆమె కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సంప్రదించారని ఆ వర్గాలు వివరించాయి. ఇటీవల రెండు మూడు రోజులపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలోనే మకాం వేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే, కవిత ప్రతిపాదనను కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు వారిద్దరి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపాయి. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెను చేర్చుకోవడం మంచిది కాదని వారిద్దరూ అభిప్రాయపడినట్లు వివరించాయి. పార్టీలో కవితను చేర్చుకుంటే కేసీఆర్ కుటుంబ కలహాలకు కాంగ్రెస్ కారణమన్న తప్పుడు సంకేతాలు వెళతాయని చెప్పినట్లు ఆ వర్గాలు వివరించాయి.

బీఆర్ఎస్‌లో తాజా పరిణామాలను గమనిస్తున్న ఆ పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు 'చేయి' అందుకునేందుకు ముందుకు వస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కవిత లేఖ.. ఆ తర్వాత లీకులు బీఆర్ఎస్‌లో కలకలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కవితతో ఆ పార్టీ పెద్దలు జరిపిన రాయబారమూ విఫలమైంది. సొంతంగా అడుగులు వేసే దిశగా ఆమె ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు సంబంధించి కాళేశ్వరం కమిషన్ కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. విచారణకు ఇద్దరూ హాజరు కానున్నారు కూడా. ఇక, ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ విచారణ ముమ్మరమవుతోంది. ఈ కేసు కూడా బీఆర్ఎస్ పెద్దల మెడకు చుట్టుకోనుంది. ఎన్నికలు జరిగి ఏడాదిన్నర గడిచినా.. ఆ పార్టీ బలోపేతం కావడానికి బదులుగా నాయకత్వ రగడ నెలకొందని ఎమ్మెల్యేల్లో ఆందోళన నెలకొంది. పార్టీ పరిస్థితిని గమనించే కవిత సొంతంగా అడుగులు వేసేందుకు పావులు కదుపుతున్నారని, అదే బాటలో తాము కూడా ప్రత్యామ్నాయం చూసుకోవాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, గతంలో అడుగు వెనక్కి వేసిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ తలుపు తడుతున్నారని తెలుస్తోంది. నిజానికి, బీఆర్ఎస్‌కు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల్లో అత్యధికులు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతం నుంచే ఉన్నారు. ఈ ఏడాది చివరికే జీహెచ్‌ఎంసీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో, కారు దిగి చేయి అందుకోవడానికి కూడా ఇదే సరైన సమయంగా సదరు ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. వాస్తవానికి, గత అసెంబ్లీ ఎన్నికల్లో బొటాబొటీ మెజారిటీతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దాంతో, కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందంటూ కేసీఆర్, హరీశ్ రావు తదితరులు పదే పదే ప్రకటనలు చేశారు. దీంతో, అప్రమత్తమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరతీశారు. పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పంచన చేరారు. అప్పట్లోనే, గ్రేటర్ సహా రాష్ట్రంలోని మరికొందరు ఎమ్మెల్యేల చేరికకూ రంగం సిద్ధమైంది. కానీ, ఫిరాయిస్తే సభ్యత్వం రద్దంటూ మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్.. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ ప్రచారం చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోనూ కాంగ్రెస్ అధిష్ఠానం ఆ ప్రక్రియను నిలిపేసింది. అయితే, తాజాగా, కేసీఆర్ కుటుంబంలో రేగిన చిచ్చుతో గందరగోళానికి గురవుతున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌కు ఆకర్షితులవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**సొంత అడుగుల దిశగా..**

రాయబారాలు విఫలం కావడంతో ఎమ్మెల్సీ కవిత తదుపరి కార్యాచరణపై దృష్టిసారించారు. సొంత బలం పెంచుకునేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే తెలంగాణ జాగృతి అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని ఆమె నిర్ణయించారు. తొలుత, గతంలో తనకు బలమైన పట్టున్న సింగరేణి ప్రాంతంపై దృష్టి సారించారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో మంగళవారం సింగరేణి ప్రాంత జాగృతి శ్రేణులతో భేటీ అయ్యారు. 'సింగరేణి జాగృతి' పేరిట కొత్త సంఘానికి అంకురార్పణ చేశారు. 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించారు. ఇప్పటికే సింగరేణి ప్రాంతంలో బీఆర్ఎసకు అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీజీబీఎసకే) ఉంది. ఆ సంఘానికి కొంతకాలంపాటు కవిత గౌరవాధ్యక్షురాలిగా పని చేశారు. దానికి పోటీగా ఇప్పుడు మరో సంఘాన్ని ఏర్పాటు చేసినా.. టీజీబీకేఎసతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కొత్త సంఘం నాయకులకు కవిత దిశా నిర్దేశం చేయడం విశేషం. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతిని ఏర్పాటు చేస్తున్నానని కవిత ఆ సమావేశంలో తెలిపారు. టీబీజీకేఎసతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పని చేస్తుందన్నారు. సింగరేణి కార్మికులు విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థనే అంతం చేయాలని కుట్రలు పన్నుతోందని, వాటిని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సంస్థలో 40 వేల మందికిపైగా కార్మికులు పని చేస్తున్నారని, వారిలో సగానికిపైగా యువకులే ఉన్నారని తెలిపారు. సింగరేణి స్కూళ్లను పునరుద్ధరించి సీబీఎసఈ సిలబ్‌సలో విద్యా బోధన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందజేయాలన్నారు. ఇక నుంచి కవిత అనుబంధ సంఘాలతో వరుసగా సమావేశమయ్యే అవకాశం ఉందని జాగృతి వర్గాలు వెల్లడించాయి. మే?ధావులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్‌తో సమావేశమవ్వడం, అనుబంధ సంఘాలను ప్రకటించడం, వాటిని మరింత బలోపేతం చేయడం దిశగా ఆమె అడుగులు ఉంటాయని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. అయితే, కవిత తాను సొంతంగా ఎదగాలనుకుంటోన్న నేపథ్యంలో ఆమె సొంతంగా త్వరలోనే పార్టీ పెడతారన్న ప్రచారం కూడా అప్పుడే మొదలైంది. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కవిత పెట్టబోయే పార్టీ తేదీని కూడా ప్రకటించేశారు. జూన్ 2న ఆమె పార్టీ పెట్టే అవకాశాలున్నాయని, ఇప్పటికే కవిత నిర్ణయం తీసేసుకుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆమె సన్నిహితులు, జాగృతి వర్గాలు మాత్రం కవిత పార్టీ పెట్టబోరని వెల్లడించాయి.

**కొత్తగా నియమితులైన జాగృతి కో ఆర్డినేటర్లు వీరే...**

బెల్లంపల్లి - కిరణ్ ఓరం, శ్రీరాంపూర్ - కుర్మ వికాస్, మందమర్రి - ఎస్. భువన్, రామగుండం1 - బొగ్గుల సాయికృష్ణ, రామగుండం 2 - కె. రత్నాకర్ రెడ్డి, రామగుండం 3 - దాసరి మల్లేశ్, భూపాలపల్లి - నరేశ్ నేత, మణుగూరు - అజ్మీరా అశోక్ కుమార్, కొత్తగూడెం - వన్నంరెడ్డి వీర నాగేంద్ర సాగర్, కార్పొరేట్ - వసికర్ల కిరణ్ కుమార్, ఎస్ టీపీపీ పవర్ ప్లాంట్ - కె. రామ్మోహన్ చారి.

## ఎస్ఎల్‌బీసీలో టీబీఎంతో తవ్వకాలు అసాధ్యం

హైదరాబాద్

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) ఇన్‌లెట్(శ్రీశైలం) వైపు సొరంగం తవ్వకానికి సంబంధించి ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ ప్రభుత్వానికి కీలక సిఫారసులు చేసింది. ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ వైపు ఇకపై టీబీఎం(టన్నెల్ బోరింగ్ మెషిన్)తో తవ్వకాలు అసాధ్యమని, డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం(డీబీఎం)లో టన్నెల్ తవ్వకం చేపట్టాలని సూచించింది. కేంద్ర అటవీ పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టుకు జారీ చేసిన పర్యావరణ అనుమతికి లోబడి పనులు చేపట్టాలని పేర్కొంది. అలాగే, ప్రమాదం కారణంగా సొరంగంలో చిక్కుకుపోయిన వారి ఆచూకీ కోసం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రాక్ మెకానిక్స్(ఎన్ఐఆర్ఎం) ప్రతినిధి డాక్టర్ అజయ్‌కుమార్ నైథాని సహకారం తీసుకోవాలని చెప్పింది. ప్రమాదకర జోన్‌లో ఉన్న 50 మీటర్లపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ), జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్ఐ) ద్వారా సమగ్ర సర్వేకు సాంకేతిక కమిటీ సిఫారసు చేసింది. అయితే, ఈ నెల 30వ తేదీ లోగా టన్నెల్‌లో భూసాంకేతిక(జియో టెక్నికల్) పరీక్షలు, జూన్ 30 నాటికి సమగ్ర సర్వే, ఇతర ప్రక్రియలను, ఆగస్టుల్లో సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని కమిటీ సూచించింది. ఇక టన్నెల్ అండ్ బ్లాస్టింగ్ విధానానికి అయ్యే ఖర్చును అంచనా వేసి, దానికి అనుగుణంగా ఒప్పందాన్ని సవరించాలని సిఫారసు చేసింది. మిగిలిన టన్నెల్ తవ్వకం పనులను ఎప్పట్లోగా పూర్తి చేస్తారో నిర్మాణ సంస్థ(జయప్రకాశ్ అసోసియేట్స్) నుంచి ప్రణాళికను తీసుకోవాలని కమిటీ సిఫారసు చేసింది.

## మంద కృష్ణకు పద్మశ్రీ ప్రదానం

న్యూఢిల్లీ

పద్మ పురస్కారాలు-2025 ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. వ్యక్తిగత విభాగంలో తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం ముగ్గురు పద్మశ్రీలు అందుకున్నారు. తెలంగాణ నుంచి ప్రజా వ్యవహారాల రంగంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ, ఏపీ నుంచి సాహిత్యం, విద్యా రంగంలో ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ, వాచస్పతి డాక్టర్ వదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి తదితరులు పద్మశ్రీ పురస్కారాలు అందుకున్నారు. మంద కృష్ణ అవార్డు అందుకుంటున్న సమయంలో ఆయన కుమార్తె కృష్ణవేణి ఉద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మేంద్ర ప్రధాన్, ప్రల్హాద్ జోషి, భూపేంద్ర యాదవ్ తదితరులు హాజరయ్యారు.

## విచారణకు ఓకే

-మొదటిపేజీ తరువాయి

కూడా. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ కమిషన్ ఇప్పటికే వందకుపైగా అధికారులు, ఇతర వ్యక్తులను విచారించింది. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే నడుచుకున్నామని వారిలో అత్యధికులు కమిషన్‌కు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసింది. కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని పేర్కొంది. విచారణకు హాజరవుతామని హరీశ్ రావు, ఈటల స్పష్టం చేసినా.. కేసీఆర్ విషయంలో ఉత్కంఠ రాజ్యమేలింది. తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ విద్యుత్తు అవకతవకలపై నియమించిన కమిషన్ నోటీసులు జారీ చేసినప్పుడు కేసీఆర్ న్యాయస్థానాలను ఆశ్రయించారు. సుప్రీం కోర్టు నుంచి ఊరట పొంది విచారణకు హాజరు కాలేదు. దాంతో, కాళేశ్వరం కమిషన్ ఎదుట ఆయన హాజరుపై సందిగ్ధం నెలకొంది. అయితే, విచారణకు హాజరు కావాలా వద్దా అనే అంశంపై ఇప్పటికే కేసీఆర్ రెండు దఫాలుగా ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మాజీ మంత్రి హరీశ్ రావుతో.. ఒకసారి కేటీఆర్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. నోటీసులపై ఏవిధంగా స్పందించాలి? విచారణ సమయంలో కమిషన్ అడిగే ప్రశ్నలకు మౌఖికంగా సమాధానం ఇవ్వాలా? లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలా? అన్న దానిపై కూడా వారు సమాలోచన చేసినట్లు తెలిసింది. ఇప్పటికే విచారణకు వెళ్లి వచ్చిన రిటైర్డ్ ఇంజనీర్లతోనూ బీఆర్ఎస్ అధినేత సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. వీటికితోడు, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు డ్యామేజీ అయ్యేవరకు జరిగిన పరిణామాలపై సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. విజిలెన్స్ నివేదికలో ఏం పేర్కొన్నారు? ఎక్కడ లోపాలు జరిగాయి? ఎన్‌డీఎసఏ ఏం చెప్పింది!? కాళేశ్వరం కమిషన్‌కు నిర్మాణ సంస్థలు ఏం సమాచారం ఇచ్చాయి? సమస్యలు తలెత్తడానికి ప్రధాన కారణాలు ఏమిటన్న దానిపైనా ఆయన ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, దేశవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న వాటికి సంబంధించిన సమాచారాన్ని కూడా సేకరించినట్లు తెలిసింది.

## తెలంగాణకు ముగ్గురు జడ్జీలు

హైదరాబాద్

దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల్లోని 21 మంది న్యాయమూర్తులను సుప్రీంకోర్టు కొలీజియం బదిలీ చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన కొలీజియం ఈ మేరకు కేంద్రానికి సిఫార్సు చేసింది. బదిలీలకు సిఫార్సు చేసిన వారిలో జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ కన్నెగంటి లలిత, జస్టిస్ చిల్లకూర్ సుమలత కూడా ఉన్నారు. జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ సుమలత మాతృ హైకోర్టు (పేరెంటల్ హైకోర్టు) తెలంగాణ కాగా, జస్టిస్ కన్నెగంటి లలిత తొలుత ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అనంతరం ఆమె కూడా తెలంగాణకు బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తుండగానే పట్నాకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, కర్ణాటకకు జస్టిస్ లలిత, జస్టిస్ చిల్లకూర్ సుమలత బదిలీపై వెళ్లారు. ఇప్పుడు ఈ ముగ్గురు తెలంగాణ హైకోర్టుకు బదిలీ కానున్నారు. కాగా, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే)గా విధులు నిర్వర్తిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం హైకోర్టులో ఏసీజేతో కలిపి 29 మంది న్యాయమూర్తులున్నారు. ఒకరు బదిలీపై వెళ్లడం, ముగ్గురు న్యాయమూర్తుల రాకతో ఈ సంఖ్య 31కి చేరనుంది. ఇంకా 11 పోస్టులు ఖాళీ ఉండనున్నాయి. అలాగే, మద్రాస్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసినట్లు సమాచారం.

## పన్ను ఎగవేతపై పక్కాగా విశ్లేషణ

హైదరాబాద్

కంపెనీల జమాఖర్చులు, లెక్కలు ఒకప్పుడు పుస్తకాల్లో ఉండేవి. ఆదా యపు పన్ను శాఖ (ఐటీ) అధికారులకు అనుమా నం వస్తే వాటిని స్వాధీనం చేసుకుని సరిచూసే వాళ్లు. ప్రస్తుతం అన్నీ కంప్యూటర్లు, ల్యాప్‌టా ప్‌లు, పెన్‌డ్రైవ్స్, హార్డ్‌డిస్క్‌ల్లోకి మారిపోయా యి. పన్ను ఎగవేత కేసుల దర్యాప్తులో కీలకమైన వీటిని పరిరక్షించడం, విశ్లేషించడానికి డిజిటల్ ల్యాబ్స్ అవసరం. కానీ, కొన్నాళ్ల క్రితం వరకు ఈ ల్యాబ్స్ ఢిల్లీ, ముంబైలో మాత్రమే ఉండేవి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్స్ (సీబీడీటీ) హైదరాబాద్‌లోనూ ఇటీవల డిజిటల్ ఇంటెలిజెన్స్ అండ్ ఎనలటిక్స్ ల్యాబ్ (డీఐఏఎల్)ను ఏర్పాటు చేసింది. బషీర్‌బాగ్‌లోని అయకార్ భవన్‌లో ఇది పని చేస్తోంది. సీబీడీటీ అమలులోకి తెచ్చిన నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ పాలసీ%-%2024 అమలులో భాగంగా ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. పన్నుల విశ్లేషణలో కీలకం: కంపెనీలు, వ్యక్తులకు చెందిన ఈ%-%మెయిల్స్, ఆన్‌లైన్‌లో ఉన్న ఆర్థిక లావా దేవీల రికార్డులు, ఇతర డిజిటల్ కార్యకలాపాలను విశ్లేషించి, దర్యాప్తు చేయడానికి ఈ డయల్ ఉపకరి స్తోంది. ఆదాయపు పన్ను ఎగవేత, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన కేసుల్ని ఐటీ అధికా రులు దర్యాప్తు చేస్తుంటారు. ఇందులో భాగంగా సంస్థలు, వ్యక్తుల స్థిరచరాస్తులకు సంబంధించిన క్రయ విక్రయాల వివరాలతో పాటు కార్పొరేట్ వ్యవహా రాల మంత్రిత్వ శాఖ, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, జీఎస్టీ, బ్యాంకు ఖాతాలు తదితర లావా దేవీలు, రికార్డులను సేకరించి విశ్లేషించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఆయా వ్యక్తుల సోషల్ మీడియా పోస్టులను కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ద్వారా విదేశీ పర్యటనలు, భారీ ఖర్చులతో ఆడంబరంగా జరిగిన వివాహాలు, విలాసవంతమైన ఇళ్లు, జీవ శైలిలకు సంబంధించిన వివరాలను సేకరించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ బేరీజు వేస్తూ ఆయా వ్యక్తులు, సంస్థలు దాఖలు చేసిన ఐటీ రిటర్న్‌లు, అడ్వాన్స్ ట్యాక్స్ తదితరాలను పరిగణనలోకి తీసుకుని దర్యాప్తు చేయాలి. డిజిటల్ ఫార్మాట్‌లో ఉండే ఈ రికార్డులను డయల్‌లో పొందుపరిస్తే చాలు.. పక్కా విశ్లేషణలను అధికారులకు అందిస్తుంది. దశలవారీగా విశ్లేషించి నివేదికలు ఇవ్వడంతో పాటు ఆయా డేటాను అత్యంత భద్రంగా దాచే సాంకేతికత డయల్‌లో ఉందని అధికారులు చెప్తు న్నారు. దర్యాప్తు అధికారులు సైతం తమ కంప్యూటర్ల ద్వారానే ఈ డేటా మొత్తాన్ని చూసుకునే అవకాశం ఉంది. దాడుల సమయంలో అధికా రులు స్వాధీనం చేసుకున్న డిజిటల్ డేటాను ఈ ల్యాబ్ భద్రపరుస్తుంది. ఈ డేటాను ట్యాంపర్ చేయడానికి, అనధికారికంగా యాక్సెస్ చేయడా నికి ఆస్కారం ఉండదు. హైదరాబాద్ ల్యాబ్‌కు అనుబంధంగా విజయ వాడ, విశాఖపట్నంలో అక్కడి అవసరాలకు తగ్గట్టు తక్కువ సామర్థ్యంతో ల్యాబ్‌లు ఏర్పాటు చేయడా నికి సీబీడీటీ సన్నాహాలు చేస్తున్నట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు తెలిపారు.

# వాయుసేనకు నూతన శక్తి!

దిల్లీ

అత్యంత అధునాతన ఐదోతరం స్టెల్త్ యుద్ధవిమానాన్ని సాకారం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్' (ఆమ్కా) ప్రాజెక్టు అమలు కోసం 'ఎగ్జిక్యూషన్ నమూనా'కు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. రక్షణ రంగంలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశీయ పరిజ్ఞానంతో ఆమ్కా ప్రాజెక్టుపై భారత్ కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. దీనికింద మధ్యస్థ బరువు కలిగిన అధునాతన స్టెల్త్ యుద్ధవిమానాన్ని అభివృద్ధిచేస్తోంది. ఇది శత్రువుల రాడార్లను ఏమార్చి, వారి గగనతలంలోకి లోతుగా చొచ్చుకెళుతుంది. దీనిద్వారా భారత వైమానిక పోరాట సామర్థ్యం మరింత మెరుగుపడుతుంది. పరిశ్రమల భాగస్వామ్యంతో బెంగళూరులోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) దీన్ని అమలు చేస్తుంది. ఎగ్జిక్యూషన్ నమూనా కింద.. ప్రైవేటు, ప్రభుత్వరంగ సంస్థలకు పోటీ ప్రాతిపదికన సమానావకాశాలు దక్కుతాయి. బిడ్‌లు స్వతంత్రంగా, సంయుక్తంగా, కన్సార్షియం ద్వారా దాఖలు చేయవచ్చు. ఆ సంస్థ భారత్‌కు చెందినదై ఉండాలి. ఆమ్కా నమూనాను ఇటీవల బెంగళూరులో 'ఏరో ఇండియా'లో తొలిసారి ప్రదర్శించారు.




**ప్రతికూల పరిస్థితుల్లోనూ సత్తా చాటేలా..**

కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఎలక్ట్రానిక్ పైలట్, నెట్ ఆధారిత ఆయుధ వ్యవస్థలు వంటి ప్రత్యేకతలు ఆమ్కా సొంతం. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఇది సమర్థంగా సత్తా చాటుతుంది.

25 టన్నుల బరువుతో తయారుకానున్న దీనిలో కృత్రిమమేధతో నడిపే ఎలక్ట్రానిక్ పైలట్, ఆయుధ వ్యవస్థలు ఉంటాయి. ఇందులో అధునాతన ఏవియానిక్స్, సెన్సర్ ఫ్యూజన్ ఉంటుంది. శత్రు రాడార్లకు దొరక్కుండా దీని అస్త్రశస్త్రాలను అంతర్గతంగా ఉంచడానికి ప్రత్యేక అరలు ఉంటాయి. ఆమ్కా బహుళ రీతుల్లో పోరాటం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. భారత వైమానిక దళంతోపాటు నౌకాదళానికీ సేవలు అందించేలా దీన్ని రూపొందిస్తున్నారు. శత్రు గగనతలంపై ఆధిపత్యం సాధించడం, భూతలంపై దాడులు, శత్రువుల గగనతల రక్షణ వ్యవస్థల ధ్వంసం, ఎలక్ట్రానిక్ యుద్ధం వంటి అనేక అవసరాలకు ఇది ఉపయోగపడుతుంది.

ఈ ఫైటర్ జెట్.. తేలికపాటి పోరాట విమానాలు–తేజస్ కలిసి వాయుసేనను బలోపేతం చేయనున్నాయి. ఈ లోహ విహంగాన్ని పైలట్ సహితంగా, పైలట్ రహితంగా పనిచేసేలా డిజైన్ చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన వెమ్ టెక్నాలజీస్ సంస్థ దీని ఆకృతిని తయారుచేసింది. ఈ ప్రాజెక్టు ప్రారంభ అభివృద్ధి వ్యయం దాదాపు రూ.15 వేల కోట్లుగా అంచనా వేశారు. బహుళ సేవలు అందించే 114 యుద్ధవిమానాలను కూడా 1,800 కోట్ల డాలర్ల వ్యయంతో వాయుసేన సమకూర్చుకోబోతోంది. ఇటీవలి ఏళ్లలో సైనికపరంగా ఇదొక భారీ కార్యక్రమం. ఆమ్కా యుద్ధవిమానాలను 2034 నాటికి వైమానిక దళంలోకి చేర్చాలన్నది లక్ష్యం.

ప్రస్తుతం ఐదో తరానికి చెందిన స్టెల్త్ యుద్ధవిమానాలు ఎఫ్–22, ఎఫ్–35 (అమెరికా), జె–20, జె–35 (చైనా) మాత్రమే వినియోగంలో ఉన్నాయి. ఎస్‌యూ–57 పేరుతో రష్యా కూడా ఈ తరహా ఫైటర్‌జెట్‌ను రూపొందించింది. వీటికి పోటీగా ఆమ్కా నిలవనుంది. ఆమ్కా తయారీ ప్రక్రియకు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) నేతృత్వం వహిస్తుంది. రక్షణ శాఖ ఆమోదించిన నమూనా ప్రకారం.. గణనీయ స్థాయిలో ప్రైవేటు భాగస్వామ్యానికి వీలుంటుంది. తద్వారా ఉత్పత్తి ప్రక్రియ వేగవంతమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

తొలివిడతగా ఉత్పత్తి చేసే మార్క్–1 శ్రేణి ఆమ్కా జెట్‌లలో అమెరికాకు చెందిన జీఈ–414 ఇంజిన్లు ఉపయోగిస్తారు. మార్క్–2లో మాత్రం దేశీయంగా అభివృద్ధి చేసే మరింత శక్తిమంతమైన ఇంజిన్లను ఉపయోగించే అవకాశం ఉంది. విదేశీ భాగస్వామ్యంతో ఈ ఇంజిన్లను రూపొందించాలని భారత్ తలపోస్తోంది.

**త్వరలో ఈ–హంస శిక్షణ విమానం**

వైమానిక శిక్షణ రంగంలో భారత్ కొత్తపుంతలు తొక్కుతోంది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ హంస (ఈ–హంస) పేరుతో రెండు సీట్లు కలిగివుండే దేశీయ ఎలక్ట్రిక్ శిక్షణ విమానాన్ని అభివృద్ధిపరిచే కార్యక్రమం ప్రారంభించామని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ మంగళవారం ప్రకటించారు. ఈ విమానాన్ని దేశీయంగా బెంగుళూరులోని నేషనల్ ఏరోస్పేస్ లేబరేటరీస్ సంస్థ అభివృద్ధి పరుస్తోందని ఆయన వెల్లడించారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఈ తరహా విమానాల కన్నా ఇది ఎంతో తక్కువగా సుమారు రూ.2 కోట్లు ఉండబోతోందని ఆయన సమీక్షా సమావేశంలో పేర్కొన్నట్టు అధికారిక ప్రకటన తెలియజేసింది.

# ఆ ఉగ్రవాద ముల్లును తొలగించాల్సిన సమయం వచ్చింది

ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే ఎంతో నొప్పి కలుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటన సందర్భంగా అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. మే 27, 2025న గాంధీనగర్‌లో రూ. 5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని.. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు.

**పాక్‌పై ఘాటు విమర్శలు**

గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహెూద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, 'ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదు' అన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక 'పరోక్ష యుద్ధం'గా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ.

**ఉగ్ర స్థావరాలపై భారత దాడులు..**

ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

**అభివృద్ధికి అంకితభావం**

2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అదీ నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# పార్టీకి తలనొప్పిగా మారిన లాలు కొడుకు

**పాట్నా :** ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి అలాగే కుటుంబం నుంచి కూడా బహిష్కరించారు. ఆయనపై ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. నిజానికి, తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రత్యేకమైన వేశధారణ, పూజా ఆచారాలు, వివాదాస్పద వ్యాఖ్యలపై బిహార్ మీడియాలో తరచు నిలుస్తుంటారు. కొంతకాలం క్రితం ఈ సంవత్సరం హోలీ రోజున, తేజ్ ప్రతాప్ యాదవ్ తన బాడీగార్డ్‌ను హోలీ మిలన్ సందర్భంగా యూనిఫాంలో డ్యాన్స్ చేయమని ఆదేశించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ అంశం బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీనియర్ సహాయకుడు జగదానంద్ సింగ్‌తో తేజ్ ప్రతాప్‌కు విభేదాలు ఉన్నట్లు సమాచారం. నిజానికి నాలుగు సంవత్సరాల క్రితం తేజ్ ప్రతాప్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ప్రముఖ నాయకుడు, బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు జగదానంద్ సింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. జగన్నాథ్ సింగ్ కు వ్యతిరేకంగా ఆయన బహిరంగంగా తన స్వరాన్ని పెంచడమే కాకుండా, జగదానంద్ సింగ్ తో ఆయనకున్న శత్రుత్వం ఆర్జేడీ అగ్ర నాయకత్వాన్ని కూడా చేరేంతగా పెరిగింది. తేజ్ ప్రతాప్ యాదవ్ మద్దతుదారుడు ఆకాశ్ యాదవ్‌ను జగదానంద్ సింగ్ విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, గగన్ యాదవ్‌ను విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసినప్పుడు వాస్తవానికి ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. గగన్ యాదవ్‌ను తేజస్వి యాదవ్ మద్దతుదారుగా పరిగణించేవారు.రెండేళ్ల క్రితం బీహార్‌లో మహా కూటమి ప్రభుత్వం ఉన్నప్పుడు, తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు అతను నరేంద్ర మోదీని దేశద్రోహి అని విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా అలయన్స్ నాయకులను ప్రధాని మోదీ అహంకారి అని విమర్శించినప్పుడు ఆయన కౌంటర్‌గా ఆ వ్యాఖ్య చేశాడు. ఈ విషయంపై తేజ్ ప్రతాప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఒక దేశద్రోహి అని అన్నారు. అప్పుడు బిజెపి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు వ్యతిరేకంగా గట్టి నిరసనలు తెలిపింది.2017లో తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రధాని మోదీ గురించి అలాంటి ప్రకటన చేయడంపై సర్వత్రా చర్చ జరిగింది. వాస్తవానికి, 2017లో కేంద్ర ప్రభుత్వం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఉన్న జి ప్లస్ భద్రతను తొలగించింది. దీని కారణంగా మొత్తం రాష్ట్రంలో రాజకీయ వివాదం తలెత్తింది. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే తేజ్ ప్రతాప్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. లాలూ జీ హత్యకు కుట్ర పన్నడంలో భాగంగానే ఆయనకు భద్రత తొలగించారంటూ తేజ్ ప్రతాప్ ఆరోపించారు.గత సంవత్సరం తేజ్ ప్రతాప్ యాదవ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్‌కు షాకిచ్చారు. నిజానికి గత ఏడాది డిసెంబర్ నెలలో తేజ్ ప్రతాప్ యాదవ్, ముఖేష్ రోషన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ప్రకటనతో ముఖేష్ రోషన్ ఏకంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ మనల్ని పొలాలు దున్నమని చెబితే, మనం వెళ్లి పొలాలు దున్నుతామని కూడా ఆయన అన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్ డిసెంబర్‌లో మహువా అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ మీడియా తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మహువా నుంచి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగారు. దీని తర్వాత, తేజ్ ప్రతాప్ యాదవ్ తాను గతంలో మహువా నుండి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కొంత పని చేశానని చెప్పాడు. ఇక్కడి ప్రజలు కోరుకుంటే, నేను కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేసి మళ్ళీ మహువాలో పని చేస్తాను అని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత ముఖేష్ రోషన్ ఏడుస్తున్న వీడియో వైరల్ అయింది.వివాహమైన కొన్ని నెలలకే తన భార్య ఐశ్వర్య రాయ్ పై విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ద్వారా తేజ్ ప్రతాప్ యాదవ్ లాలూ కుటుంబానికి చాలా అసౌకర్య పరిస్థితిని సృష్టించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ 2018 మేలో ఐశ్వర్య రాయ్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత అంటే నవంబర్ 2018లో తేజ్ ప్రతాప్ తన భార్య నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం లాలూ కుటుంబానికి సంబంధించినది కాబట్టి దీనిని మీడియాలో రచ్చ రచ్చ అయింది. ఇలా మొత్తంగా పార్టీతో పాటు కుటుంబానికి కూడా పెద్ద తలనొప్పిగా మారిన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు సమాచారం.



## వచ్చే నెలలో మంచి వర్షాలే

న్యూఢిల్లీ

నైరుతి రుతుపవనాలు ఇప్పటికే దేశంలోకి ప్రవేశించాయి. రోజురోజుకీ విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. జూన్ నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) మంగళవారం తెలియజేసింది. దేశంలో దీర్ఘకాల సగటు వర్షపాతం 166.9 మిల్లీమీటర్లు కాగా, వచ్చే నెలలో అంతకంటే 108 శాతం అధిక వర్షం కురిసే పరిస్థితులు ఉన్నాయని కేంద్ర ఎర్త్ సైన్సెస్ శాఖ కార్యదర్శి ఎం.రవిచంద్రన్ చెప్పారు. దేశవ్యాప్తంగా సాధారణం నుంచి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈశాన్య, వాయవ్య, దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే వర్షపాతం నమోదు కావొచ్చని పేర్కొన్నారు. వర్షాల కారణంగా ఈశాన్యం, వాయవ్య ప్రాంతాలు మినహా దేశమంతటా గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం, అంతకంటే తక్కువగానే రికార్డు అవుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. సాధారణ వర్షపాతం 87 సెంటీమీటర్లు కాగా, ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ దాకా 106 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే వీలుందని తెలిపారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్‌ప్రదేశ్‌లో మంచి వర్షాలు కురుస్తాయని వివరించారు. పంజాబ్, హరియాణా, కేరళ, తమిళనాడుల్లో సాధారణ కంటే తక్కువ వర్షం పడుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. భారత్‌లో 2020లో 958 మిల్లీమీటర్లు, 2021లో 870, 2022లో 925, 2023లో 820, 2024లో 934.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది.

## క్లాసులు డుమ్మా కొడితే ఇంటికే

వాషింగ్టన్

అమెరికాలో విద్యనభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తరగతులకు డుమ్మా కొట్టినా లేక కోర్సులు మధ్యలో వదిలేసినా వీసా రద్దు కావడం ఖాయం. భవిష్యత్తులో వీసా కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం కూడా ఉండదు. అంటే అమెరికాలో మళ్లీ అడుగు పెట్టడం చాలా కష్టమనే చెప్పొచ్చు. విద్యాసంస్థకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా తరగతులకు గైర్హాజరు కావడం లేదా కోర్సును మధ్యలోనే వదిలేయడం వంటివి చేస్తే విద్యా వీసా రద్దవుతుందని ఇండియాలోని అమెరికా ఎంబసీ తేల్చిచెప్పింది. ఈ మేరకు మంగళవారం సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేసింది. వీసా నిబంధనలకు ఎట్టిపరిస్థితుల్లోనూ కట్టుబడి ఉండాలని తేల్చిచెప్పింది. అమెరికాలో చదువుకుంటున్న కాలం లో సమస్యలేవీ రాకుండా ఉండాలంటే స్టూడెంట్ స్టేటస్ కోల్పోకుండా జాగ్రత్తపడాలని పేర్కొంది. అమెరికాలో లక్షలాది మంది భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతిఏటా వీరి సంఖ్య పెరుగుతోంది.

**విదేశీ విద్యార్థుల్లో ట్రంప్ గుబులు**

అమెరికాలోని విదేశీ విద్యార్థులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇటీవలి కాలంలో కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ముందస్తుగా నోటీసు ఇవ్వకుండానే వీసాలు రద్దు చేస్తోంది. దాంతో చాలామంది అమెరికాను వీడి స్వదేశాలకు వెళ్లిపోవాల్సి వస్తోంది. పాలస్తీనాకు అనుకూలంగా నిరసనల్లో పాల్గొన్నవారి వీసాలు రద్దయ్యాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలినా వేటు పడింది. ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలపై న్యాయ పోరాటం చేసే శక్తి లేని విద్యార్థులు మౌనంగా స్వదేశాల బాట పడుతున్నారు. న్యాయ పోరాటంలో గెలిచిన విద్యార్థులు సైతం కొందరు ఉన్నారు. కానీ, వారి సంఖ్య చాలా స్వల్పం. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూంల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలోని స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(సెవిస్) నుంచి విదేశీ విద్యార్థుల వివరాలను హఠాత్తుగా తొలగిస్తున్నారు. దాంతో వారు అమెరికా వదిలి వెళ్లాల్సి వస్తోంది. ఇలా తొలగిస్తున్నట్లు విద్యార్థులకు గానీ, యూనివర్సిటీలకు గాను ముందుగా తెలియజేయడం లేదు. మరోవైపు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) సదుపాయాన్ని తొలగించాలని ట్రంప్ సర్కారు నిర్ణయించడం విదేశీ విద్యార్థుల్లో గుబులు రేపుతోంది. ఈ మేరకు ఫెయిర్‌నెస్ ఫర్ హై–స్కిల్డ్ అమెరికన్స్ యాక్ట్%–%2025 పేరిట ఒక బిల్లును ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ బిల్లు చట్టంగా మారితే.. గ్రాడ్యుయేషన్ తర్వాత విదేశీ విద్యార్థులు అమెరికాలో ఉద్యోగాలు చేసుకొనేందుకు అవకాశం ఉండదు. చదువు పూర్తికాగానే సొంత దేశాలకు వెళ్లిపోవాల్సిందే.

## సరిహద్దుల్లో ఓ పోస్టుకు ౦౦'సింధూర్' పేరు.. బీఎస్‌ఎఫ్ ప్రతిపాదన

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ నెల రెండో వారంలో పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్ పేరుతో మెరుపుదాడులు చేసింది. ఏకంగా 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో భారత సైన్యం తెగువకు గుర్తుగా సాంబా సెక్టార్‌లోని ఓ పోస్టుకు 'సింధూర్' పేరు పెట్టాలని భారత సరిహద్దు భద్రతా దళం ప్రతిపాదించింది. మే 10న సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అమరులైన మరో ఇద్దరి పేర్లను కూడా పరిశీలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మే 10న పాక్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు బీఎస్‌ఎఫ్ జవాన్లు, మరో భారత సైనికుడు మరణించారని బీఎస్‌ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. 'మే 10న మా పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. బీఎస్‌ఎఫ్ దళాలు వాటిని సమర్థంగా ఎదుర్కొంటున్న క్రమంలో బృందంలోని బీఎస్‌ఎఫ్ సబ్–ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఇంతియాజ్, కానిస్టేబుల్ దీపక్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి సరిహద్దులోని పోస్టులకు వారి పేర్లను పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం' అని శశాంక్ చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో బీఎస్‌ఎఫ్ మహిళా సిబ్బంది ఎంతో తెగువతో ఫార్వర్డ్ పోస్టులపై పాక్‌తో పోరాడారని శశాంక్ ప్రశంసించారు. అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలో మహిళా బీఎస్‌ఎఫ్ కానిస్టేబుళ్లు పాక్ డ్రోన్‌లను సమర్థవంతంగా తిప్పి కొట్టారని తెలిపారు. మరోవైపు భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడంతో ఉగ్రవాదులు భారత్‌లో చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని.. పాక్ ఆక్రమిత కశ్మీర్ వెంబడి వారు చొరబడే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నట్లు చెప్పారు. కాబట్టి భద్రతా దళాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


## సిందూర రేఖ ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటాం

**ముంబై:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సిందూర రేఖ' ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పామని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. పహల్గాంలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు ఊచకోత కోసిన అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత బలగాలు పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపుదాడులు చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడాన్ని ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్‌షా ప్రస్తావించారు. మోదీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, మన తల్లులు, కుమార్తెలు, సోదరీమణుల నుదుటిపై సిందూరం ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటి చెప్పామని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, పహల్గాం ఉగ్రదాడి వెనుక ఎవరున్నా వారిని అంతమొంది స్తామని చెప్పారు. ముష్కరులు ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టే ప్రసక్తి లేదని ప్రధానమంత్రి చాలా స్పష్టంగా చెప్పడాన్ని గుర్తుచేశారు. పహల్గాంలో ఉగ్రవాదాలు అమాయక ప్రజలను వారి కుటుంబ సభ్యుల కళ్లముందే మతం అడిగి మరీ కాల్చిచంపారని, ఇందుకు వారు మూల్యం చెల్లించక తప్పదని, ప్రతి ఒక్కరిని ఏరిపారేస్తామని చెప్పారు. దేశ సాయుధ బలగాలు, పౌరులు, సరిహద్దుల విషయంలో తాము ఎలాంటి రాజీ పడమని అమిత్‌షా తెలిపారు. మౌనంగా ఉండే శకం ముగిసింది. ప్రధాని నాయకత్వంలో భారతదేశం చాలా స్పష్టతతో, పూర్తి సామర్థ్యంతో ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటుందని చెప్పారు. పౌరులు, సరిహద్దులు, బలగాలను ఎవరు సవాలు చేసినా ప్రతిఘటన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక


# తెలుగు ప్రజలకు వరం సురవరం

అవి తెలుగు భాషను గుర్తించని, స్థానిక ప్రాంతీయ భాషకు విలువలేని, తెలుగు భాషలో చదువు కోవడానికి కూడా సౌకర్యాలు అంతగా లేని రోజులు. నిజాం పాలకుల నిరంకుశ పాలనలో సామాజిక చైతన్యం దాదాపు శూన్య స్థితిలో స్తబ్ధంగా ఉన్న సమయం. తెలంగాణ ప్రాంతంలో అధికార భాష ఉర్దూ మాధ్యమంలో చదువులు సాగడం, ఉర్దూలోనే ప్రభుత్వ, వ్యావహారిక కార్యక్రమాలు కొనసాగడం, చదువుకున్న వారు ఉర్దూ చదవటం ఒక హెూదా చిహ్నంగా ప్రజలు భావించే కాలం. అప్పుడు రాజభాషగా, పాలనా భాషగా, వ్యవహార భాషగా ఉర్దూ ఉండగా, ఉర్దూ భాషలోనే మీజాన్, జామీన్, రయ్యత్ పత్రికలు వచ్చేవి. అప్పటికి రెండు తెలుగు వార పత్రికలు మాత్రమే 'నీలగిరి' నల్లగొండ జిల్లా నుండి, 'తెలుగు' వరంగల్ జిల్లా నుంచి వెలువడు తుండేవి. అలాంటి నిజాం రాజ్యంలో, ప్రతికూల వాతా వరణంలో తెలుగు పత్రికని స్థాపించడమే ఓ సాహసం. ఉర్దూ, సంస్కృతం, మరాఠీ భాషలు రాజ్యమేలుతున్న నిజాం రాజ్యంలో తెలుగు సాహిత్యం నిలదొక్కు కునేందుకు 'గోలకొండ పత్రిక' బీజం వేసింది. హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజల విజ్ఞానానికి తెలుగులో పత్రికను ప్రారంభించాలని నిశ్చయించారు. అంధకార బంధుర మైన నాటి పరిస్థితులలో గోలకొండ పత్రిక అనే చిరుదివ్వెను వెలిగించి తన బహుముఖ ప్రజ్ఞతో సంస్థలను, ఉద్యమాలను నిర్మించి, ప్రజల చైతన్యాన్ని తట్టిలేపే బృహత్తర కార్యక్రమం ప్రారంభించారు సురవరం ప్రతాపరెడ్డి. మాతృ భాషలో చదువుకొనే అవకాశాలు లేక అంతా ఉర్దూమయమై, నిజాం నిరంకుశ పరిపాలనలో, నిద్రాణ స్థితిలో ఉన్న తెలంగాణను జాగృతం చేయాలన్న సురవరం దీక్ష ఫలితమే...1926 మే 19న గోలకొండ పత్రిక ప్రారంభ నేపథ్యం. ఆ పత్రిక వారానికి రెండు మార్లు వెలువడు తుండేది. పత్రిక నిర్వహణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. జాతీయ భావాలను ధైర్యంగా ప్రచారం చేశారు. 1947 లో అది దినపత్రికగా మారింది. నిజాంను తన పత్రికలలో ఏకిపారేస్తూ దూకుడుగా వ్యవహరించేవారు సురవరం. ఒక దశలో నిజాం రాజు గోలకొండ సంపాదకీయాలకు భయపడ్డారంటే... ఆయన కలం నిజాం ను ఎంత కలవర పరిచిందో అర్థం చేసుకోవచ్చు. పత్రిక ఆదర్శాలను గురించి వివరిస్తూ ప్రతాపరెడ్డి ఒక సంపాదకీయంలో... "మేము మా పత్రిక స్థాపన కాలం నుండియు రెండంశములు దృష్టి పథమందుంచు కొని దేశీయులకు సేవ చేయు చున్నాము. మొదటిది ఆంధ్రాభాషా సేవ, రెండవది జాతి, మత, కుల వివక్షత లేక ఆంధ్రులలో సర్వశాఖల వారి యొక్క సత్వరాభి వృద్ధికై పాటుపడుట". ఈ ఆశయాన్ని నెరవేర్చేందుకే ప్రతాపరెడ్డి క్షణం విశ్రాంతి లేకుండా ఎనలేని కృషి చేశారు. గోలకొండ పత్రికకి సురవరమే సర్వస్వంగా ఉండేవారు. సంపాదకుడి దగ్గర నుంచి ప్రూఫ్ రీడరు వరకూ అన్ని బాధ్యతలూ నెత్తిన వేసుకుని పత్రికను నడిపించే వారు.



గోలకొండ ప్రతాపరెడ్డి ప్రతిభకు అద్దం పట్టింది. తెలంగాణ ప్రజానీకాన్ని జాగృత పరచటంలో అద్భుత పాత్రను నిర్వహించింది. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి పత్రికా సంపాదకుడిగా, రచయితగా సేవలు అందించారు. ఆయన రాసిన వ్యాసాలూ, పద్యాలూ, విమర్శలూ, సంపాద కీయాలూ 1000కి మించి ఉంటాయి. ఇతర పత్రికల్లో 100కు పైగా వ్యాసాలు రాసి ఉంటారు. కథానికలూ, కవితలూ రాశారు. పత్రికలో కొన్ని శీర్షికలని స్వయంగా నిర్వహించారు. చిత్రగుప్త, భావకవి, రామ్మూర్తి, యుగపతి సింహ, సంగ్రామసింహ మొదలైన ఎన్నో మారుపేర్లతో ఆయన అసంఖ్యాక రచనలు చేశారు. 1896 మే 28 తేదీన జన్మించిన సురవరం కర్నూలులో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. వెల్లాల శంకరశాస్త్రి వద్ద సంస్కృత కావ్యాలు, వ్యాకరణం చదువు కొన్నారు. నిజాం కాలేజీలో ఎఫ్.ఎ. మద్రాసు ప్రెసిడెన్సి కాలేజిలో బి.ఏ. చదివిన తర్వాత బి.ఎల్. చదివి న్యాయవాద వృత్తిని చేపట్టారు. కాని ఎంతో కాలం ఆ వృత్తిలో ఉండలేక పోయారు. గాంధీజీ నాయకత్వంలో సాగుతున్న స్వాతంత్ర్య పోరాటం ఆయనను ఆకర్షించింది. తెలంగాణ ప్రజల దైన్యం, దారిద్ర్యం, ప్రాథమిక హక్కులను కూడా నోచుకోని దుస్థితి చూచి చలించి పోయారు. భావుకుడైన రచయితగా, సురవరం కథలు నిజాం కాలం నాటి ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించినవి. 1924లో హైదరాబాద్ లోని రెడ్డి హాస్టల్ కార్యదర్శిగా నియమితులై, ప్రతాపరెడ్డి హాస్టల్ విద్యార్థులలో క్రమశిక్షణ నెలకొల్పి వారిని చైతన్య వంతులను కావించి, నాటి కొత్వాల్ అయిన రాజా బహదూర్ ఆశీస్సులతో 1926 మే 10వ తేదీన 'గోలకొండ' పత్రికను ప్రారంభించారు. పోలీస్ చర్య వరకు ప్రతాపరెడ్డి 'గోలకొండ' పత్రికా సంపాదకులుగా పనిచేసారు. 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన మొట్టమొదటి 'ఆంధ్ర మహాసభ'కు అధ్యక్షత వహించారు. కార్యాకలాపాలన్ని తెలుగులోనే జరగాలంటూ తీర్మానం చేయించారు. 1951 లో ప్రతాపరెడ్డి పులిజాల హనుమంతరావు తో కలిసి 'ప్రజావాణి' దినపత్రికను స్థాపించి రెండేళ్ళు నడిపారు. ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి పట్ల ప్రగాఢమైన అభిమానం ఉండేది. ప్రజలలో విజ్ఞాన వికాసానికి గొప్ప రచనలు చేశారు. తెలంగాణా ప్రజల భాషనుకాని, సంస్కృతినిగాని తక్కువ చేసి మాట్లాడితే సహించేవారు కాదు. తెలంగాణలో తెలుగు కవులు లేరన్న ముడుంబ వెంకట రాఘవాచార్య వ్యాఖ్యలకు స్పందించి, 354 మంది తెలంగాణ కవుల పరిచయాలతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక'ను విడుదల చేశారు సురవరం. ఆయన నిజాం రాష్ట్ర పాలన, మొగలాయి కథలు, సంఘోద్ధరణ, ఉచ్చల విషాదము, గ్రంథాలయము, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, యువజన విజ్ఞానం మొదలైన రచనలు, దాదాపు 40 గ్రంథాలు రచించారు. సురవరం రచించిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 'కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు' లభించింది. దానిలో దాదాపు వెయ్యేళ్ల ఆంధ్రుల చరిత్రను నమోదు చేశారు. తెలంగాణలో గ్రంథాల యోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించారు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాల య మహాసభకు, 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు ఆయనే అధ్యక్షులు. 1952 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో, మిత్రుల ఒత్తిడిపై వనపర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పక్షాన పోటీచేసి విజయం సాధించారు. కాని రాజ కీయాలు ఆయనకంతగా రుచించలేదు. త్యాగము, దేశభక్తి, భాషాభి మానం ప్రజా శ్రేయస్సు పరమార్థంగా జీవించిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగష్టు 25న దివంగతుల య్యారు. అయన సేవలు అందుకొనని సంస్థ తెలంగాణలో లేదంటే అతిశయోక్తి కాదు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షు లుగా పనిచేశారు. శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, వేమన ఆంధ్ర భాషా నిలయం, హిందీ ప్రచారసభ తదితర సంస్థల ప్రగతికి ఎంతో కృషి చేశారు. తెలుగు జాతికి అయన చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం ఉంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతు లుగా, పత్రికా సంపాదకులుగా, న్యాయవాదిగా, రచయితగా, సంఘ సంస్కర్తగా, ప్రజా ప్రతినిధిగా, చరిత్ర కారునిగా, పరిశోధకుడుగా, పండితుడు గా, క్రియాశీల ఉద్యమ కారుడుగా బహుముఖాలుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. తెలంగాణ సాంస్కృ తిక చరిత్రలో సురవరం ఒక అధ్యాయం. ఆయన తెలుగు ప్రజలకు వరం..

# భారత జలాంతర్గాముల అసమాన సేవలు

భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం. ఐ.ఎన్.ఎస్. షంకుల్ అనేది భారత నౌకా దళానికి చెందిన డీజిల్–ఎలక్ట్రిక్ జలాంతర్గామి. ఇది భారత దేశంలో నిర్మించిన రెండవ జలాంతర్గామి. మజగావ్ డాక్ లిమిటెడ్ ద్వారా నిర్మించబడింది. 1992 మార్చి 21 ప్రారంభించ బడి, 1994 మే 28న సేవలో ప్రవేశం పొందింది. ప్రస్తుతం భారత నావికా దళంలో చురుకుగా సేవలో ఉంది. జలాంతర్గా ములు... ఐ.ఎన్.ఎస్. శిశుమార్, ఐ.ఎన్.ఎస్. షంకుష్, ఐ.ఎన్.ఎస్. షల్కి కూడా ఈ తరగతికి చెందినవే. ఐ.ఎన్.ఎస్. షంకుల్, ఇతర శిశుమార్–తరగతి జలాంతర్గాములతో పాటు, భారత నావికాదళం యొక్క సముద్ర భద్రత మరియు వ్యూహాత్మక ప్రయోజనాలలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010–2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు. నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ–సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ–సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు. భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు – వాటి తేదీల



వివరాలు ఇలా ఉన్నాయి...ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987, ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992, ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986, ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994, ఐ.ఎన్.ఎస్.సింధు వీర్...11 జూన్ 1988, ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000, ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974, ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు 1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987, ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎస్. సింధు విజయ్... 17డిసెంబర్1990, ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్ 1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వ విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది. ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక. ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి... ఐఎన్ఎస్ అరిహంత్ ...నూక్లియర్ సబ్‌మెరైన్. నూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి నూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది. చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి. ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ములపొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశాలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

# ప్రమాదంలో న్యాయవ్యవస్థ

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా బలహీనపడింది. ప్రజల ప్రాతినిధ్యం అంతకంతకూ నామమాత్రంగా మారిపోయింది. అధ్యక్ష తరహా పాలనను బీజేపీ కోరుతున్నదంటే అది నియంతృత్వం నెలకొల్పటానికే. దాని రాజకీయ దృక్పథం సమానత్వానికి, సమాన అవకాశాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని గత పదకొండేండ్లుగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నది. అందులో భాగమే ఇటీవల కాలంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థపై మోడీ– ఆయన పరివారం దాడి. తమిళనాడు శాసనసభ ఆమోదం పొందిన పది బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవటం సరికాదని, మూడునెల్లలోపు ఏ విషయమైనా తేల్చిచెప్పాలని ఏప్రిల్ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది, ఆ బిల్లులను ఆమో దించింది. 415 పేజీల తీర్పులో సమైక్య స్వభావం గల రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు గరిష్టంగా మూడు నెలల్లోపు ఆమోదించ టమో లేదా తిప్పి పంపిచడమో చేయాలని, అయితే వెనక్కి పంపితే తగిన కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాక గవర్నర్ల వ్యవహార శైలిపై రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించ వచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. వాస్తవానికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం సమైక్య స్వభావాన్ని , రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చేసిన తప్పులను సరిచేసింది. గవర్నర్లు రాజ్యాంగ సహకార సమైక్య వ్యవస్థను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి అలాకాకుండా మొదటి నుండి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారి రాష్ట్రాల్లో వేరే ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకోవడం చేస్తున్నారు. 1967 తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, వనరుల మధ్య తరచూ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా 1983 తర్వాత అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో వివాదాలు మరింత ముదిరాయి. దీంతో కేంద్ర రాష్ట్ర సంబంధాలు పరిశీలించి, మంచి సలహాలు, సమ న్వయం కోసం 1970లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిషన్ వేసింది. 1973లో పంజాబ్‌లో అకాలీదళ్ ప్రభుత్వం 1973లో ఆనందపుర సాహెబ్ తీర్మానం చేసింది. ఇందిరాగాంధీ 1983లో సర్కారియా కమిషన్, తర్వాత వాజ్‌పేయి పూంచ్ కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, ఆదాయ వనరుల పంపిణీపై మంచి సలహాలు, సూచనలిచ్చాయి. కానీ ఇవన్నీ బుట్ట దాఖలయ్యాయి. రాష్ట్రాల్లో గవర్నర్ల మితిమీరిన జోక్యం ఎక్కువైంది. రాష్ట్రపతి పాలన విధించే నిబంధన 356 దుర్విని యోగమైంది. ఉమ్మడి ఏపీలో అప్పటి గవర్నర్ రామ్‌లాల్ ప్రజాస్వామికంగా ఎన్నికైన ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియ మించారు. అలాగే 1994లో కర్నాటకలో బొమ్మరు ప్రభు త్వాన్ని గవర్నర్ సిఫార్సులతో రాష్ట్రపతి పాలన విధించారు. ఈ పరిణామాలను న్యాయస్థానాలు ఆక్షేపించాయి. గవర్నర్లు రాజ్యాంగబద్ధ అధికారాలను అపహస్యం చేయరాదని ,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు కాపా డాలని హితవు పలికాయి. ఇక ప్రస్తుత విషయానికొస్తే తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి బిల్లులు అట్టిపెట్టుకోవడంపై కోర్టు తీర్పు వెలువడగానే ఉప రాష్ట్రపతి ధన్కర్ "న్యాయవ్యవస్థ కంటే చట్టసభలే ఎక్కువ అని, రాష్ట్రపతి నిర్ణయాలను కోర్టులు అక్షేపించటం సరికాదని" సుప్రీం కోర్టు తీర్పుపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునిబంధన 142 ప్రకారం పద్నాలుగు అంశాలతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఇదంతా కేంద్రంలోని బీజేపీ సర్కార్ కనుసన్నల్లోనే జరిగిందనేది వాస్తవం! మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, చివరకు న్యాయ వ్యవస్థను కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకే సవాల్ విసరటం, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను ప్రశ్నించడం ముమ్మాటికి సరైనది కాదు. రాష్ట్రపతి ప్రశ్నలపై పరోక్షంగనైనా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవారు స్పందించారు. "మన ప్రజాస్వామ్య దేశంలో ఏ వ్యవస్థ గొప్పది కాదని%ొ% భారత రాజ్యాంగం మాత్రమే సర్వోన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో కీలక స్తంభాలైన శాసన, కార్యనిర్వాహక ,న్యాయ వ్యవస్థలు మూడు సమానమే"నని అన్నారు. ఈమూడు పరస్పరం గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అయితే అవి రాజ్యాంగ పరిధిలో ఉండాలని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, రాజ్యాంగమే అత్యున్నతమైనదని తేల్చిచెప్పారు. ఈ విషయం 1973లో కేశవనంద భారతి కేసులో పదమూడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం కూడా ఇదే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా పలు వేది కలపై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ న్యాయమూర్తుల మాటలు ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సడలకుండా చేశాయనడంలో సందేహం లేదు. ఇక రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు న్యాయమూర్తులు తీర్పులోనే సమాధానమిచ్చారు. 2016లో రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై మూడు నెలల కాల పరిమితి విధిస్తూ హెూం వ్యవ హారాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ( మెమోరాండం) అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు ప్రకారం తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ తీర్పు భారత రాజ్యాంగాన్ని, సమైక్య స్ఫూర్తిని , రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడిందని, ఇది ఎంతో ఆదర్శవంతమైన తీర్పు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తిరుపతిలో ఇటీవల పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రశంసించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాదని న్యాయవ్యవస్థ పైనే రాష్ట్రపతి ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయని ఆయన బాధపడ్డారు. రూపంలో ఆది నుండి భారతదేశం ప్రజాస్వామికం కానీ, సారంలో నియంతృత్వంగా ఉంది. మరి ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగంపైనే దాడి మొదలు పట్టింది. ఈ పార్టీ మాతృ సంస్థ ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని అంగీకరించదు. సనాతన ధర్మం, మనస్మృతి వీరికి శిరోధార్యం. రాజ్యాంగ ఆశయాలు, విలు వలకు కాషాయ నేతలు కట్టుబడరు. మన రాజ్యాంగ ఆశయాలు, విలువలు ప్రజలకు అందకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు."1950 జనవరి 26 మనం వైరుధ్యాల్లోకి ప్రవేశిస్తున్నాం.రాజకీయాల్లో సమానత్వం కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని మనం పరిష్కరించకపోతే అసమానత్వంతో బాధ పడుతున్న ప్రజలు ఈవ్యవస్థలను బద్దలు కొడతారు" అని అన్నారు. ఏమైనా బలమైన సామాజిక ఉద్యమాల ద్వారానే రాజ్యాంగ ఆశయాలు, విలువలు, హక్కులు రక్షించబడతాయి.

## కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి

# పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలి

**ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా**



**రాజపేట, మే 27( సూర్య ప్రతినిధి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ, పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో పని దగ్గర త్రాగునీరు, నీడకు టెంట్, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలి నర్సింహ కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను, సీనియర్ మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, అర్హత ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. సంవత్సరం మొత్తం పనులు కల్పించాని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాని కోరుతూ ఈనెల 30న జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ, ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం, ఎర్వ సబిత, బోనాల బాలలక్ష్మి, కోడేల పద్మ, ముచ్చనపల్లి మౌనిక, కటిక సంధ్య, జాప కృప , బొల్లు కవిత, బోనాల పద్మ, బోనాల అండాలు, వెంకటేష్, ఎర్ల బాల్ రెడ్డి, జాప అనీల్, నాగమణి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ధాన్య కొనుగోలు



**సూర్య మర్రిగూడ ప్రతినిధి** శివన్న గూడెంలో రైతు సేవా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కేంద్రంలో ధాన్య కొనుగోలు ముగిసినట్లు బ్యాంక్ చైర్మన్ బలం నరసింహ తెలియజేశారు ఈ సీజన్లో 220 మంది రైతుల నుంచి 10677 క్వింటాళ్లు ధాన్యాన్ని సేకరించి 37 లారీల ద్వారా ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో మధు గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదిక నందు శాస్త్రవేత్తలచే రైతు నేస్తం కార్యక్రమం




మర్రిగూడ సూర్యప్రతినిధి రైతు నేస్తం వీడియో కాన్ఫిడెన్స్ మరి కూడా మండలంలో రైతు వేదికలు మంగళవారం సేమ్ పది గంటలకు వానకాలం సాగుకు యాజమాన్య పద్ధతులు గురించి మర్రిగూడ వైదిక రైతు వేదిక నందు శాస్త్రవేత్తలచే రైతు నేస్తం కార్యక్రమం జరిగింది రైతులు మరియు మునుగోడు డివిజన్ ఏడిఏ మరియు ఏవో ఏఈవోలు అందరూ పాల్గొని శాస్త్రవేత్తలు సూచనలు రైతులకు తెలియజేసినారు

## 11 వ ప్రపంచ యోగా దినోత్సవం



**సంస్థాన్ నారాయణపుర్, మే 27( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో 11 వ ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి యోగా థీమ్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదం తోటి యోగ 2025 జూన్ 21 నిర్వహించాలని అందులో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ కమ్యూనిటీ హాల్ వద్ద యోగ యొక్క ప్రాముఖ్యతను ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపుర్ మెడికల్ ఆఫీసర్ ఏ కవిత ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్నటువంటి ప్రజలకు వయోవృద్ధులకు యువకులకు వివరించడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి యోగ దినోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అక్కడ ఉన్నటువంటి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పి కవిత, పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, యోగ ఇన్స్ట్రక్టర్లు సిలువేరు సైదులు,ఝాన్సీ,ఆశ వర్కర్ సరిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాల విడుదల కోసం, ఉపాధి చట్ట రక్షణ కోసం

# ఈ నెల 30న నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**



**భువనగిరి, మే 27(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మికులతో కలిసి ధర్నా జయప్రదం కోరుతూ కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి నుండి నూతన జాబు కార్డులు ఇవ్వకపోవడంతో అనేకమంది వ్యవసాయ కూలీలు, పేదలు ఉపాధి హామీ పథకంలో పనిచేసే పరిస్థితి లేదని ఇప్పటికైనా ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి నూతన జాబు కాడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టంలో వారం వారం డబ్బులు చెల్లించాలని ఉన్న నెల రోజులకు ఒక్క సారి డబ్బులు ఇస్తే కూలీల కుటుంబాలు ఏమి తిని బతకాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వారం వారం డబ్బులు చెల్లించాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని, గ్రామపంచాయతీ ద్వారా ఉపాధి కార్మికులకు తాగడానికి నీళ్లు అందించాలని, ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి పెండింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఈ నెల 30న నిర్వహిస్తున్న ధర్నాలలో ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య, చొక్కాకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి హామీ కార్మికులు పుల్లెల శ్రీలత, మెరుగు లక్ష్మమ్మ, గజ్జి కవిత, దేశెట్టి పద్మ, మెరుగు స్వాతి, కొండమడుగు మడుగు పద్మ, కొండమడుగు కావ్య , పుల్లెల సంతోష, గజ్జి పద్మ, పల్లెర్ల ప్రమీల, అందె మనమ్మ, కొండ భాలమని, బొడ్డు ధనలక్ష్మి, దొమ్మాటి శంకరమ్మ, గడ్డం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్ట్ దురదృష్టకరం

**సుర్వి యాదయ్య గౌడ్**







**సంస్థాన్ నారాయణపూర్, మే 27( సూర్య ప్రతినిధి ):** ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో వినపత్రం అందజేసే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది. సోమవారం రాత్రి నుంచి పోలీసులు సర్పంచుల ఇండ్ల దగ్గర కాపువాసి అరెస్టు చేయడం ఇది చాలా దురదృష్టకరం. ఎందుకంటే శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లుల పరిష్కారం ప్రభుత్వం చేయాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం చేయకపోవడంతో సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పనిచేస్తున్న ప్రభుత్వం అనిపిస్తుంది వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపము లాగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుంది ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 153 కోట్లు ప్రకటిస్తున్నామని చెప్పి పెండింగ్ బి ల్లులు సర్పంచులకు అందలేదు కేవలం కాంట్రాక్టర్లకు ఎస్డిఎఫ్ బిల్లులు విడుదల చేసి అవి సర్పంచుల పెండింగ్ అనడం అన్యాయం అవివేకం అవాస్తవం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో తీర్మానాలు ఎంబీ రికార్డ్ చేసి ఏఈ డిఈ తో రికార్డ్ చేయించి చెక్ మేజర్ చేయించి ఉన్నవి వాటిని వెంటనే గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ ఎస్ఎఫ్సి నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని పలుసార్లు కోరిన మా పరిష్కారం చూపకపోవడంతో పైగా అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశం పెంచాలని కోరుతున్నాం.

# మద్దూరు మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన





**ఎస్.డి.ఎఫ్. రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన.**

**-గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశం.**

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మద్దూర్, మే 27:-** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం జిల్లాలోని మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించి ఆ మండలంలో ఎస్. డీ. ఎఫ్ ( స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) తో కొనసాగుతున్న బీటి రోడ్డు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు, బీటీ రెన్యువల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా నారాయణపేట మండలం బండ గొండ నుంచి మద్దూరు మండలం చెటన్పార్ బీటీ రోడ్డు, అలాగే బండ గొండ నుంచి మద్దూరు మండలం మోమినాపూర్ బీటీ రోడ్డు పనులతో పాటు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు చేయించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. ఆ తర్వాత మోమినాపూర్ నుంచి గని మోనిబండ, అభంగాపూర్ ( నారాయణ పేట మండలం) లింక్ బీటీ రోడ్డు పనులు, అప్పిరెడ్డిపల్లి ( మద్దూరు) నుంచి రెనివట్ల రాళ్ల బావి బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చివరగా రెనివట్ల నుంచి మోమినాపూర్ వరకు పూర్తయిన బీటీ రోడ్డు ను కలెక్టర్ పరిశీలించారు. ఆయా రోడ్డు నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఈ. ఈ. హిర్యా నాయక్, ఏ.ఈ విలోక్ ను కలెక్టర్ ఆదేశించారు. కొత్త బీటీ రోడ్ల పనులతో పాటు రెన్యువల్ బీటీ రోడ్ల పనులు కూడా ప్రారంభించి వెంటనే పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు.

**భూనేడు కళాశాల నిర్మాణ పనుల పరిశీలన**

కొత్తపల్లి మండలం భూనేడు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఇంకా పిల్లర్ల స్థాయిలోనే ఉన్నాయని, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో పనులు జరుగుతున్నాయని, పాఠశాల పునః ప్రారంభం అయితే మళ్ళీ పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంటుందని, పనులను తొందరగా పూర్తి చేయించాలని అధికారులకు ఆమె సూచించారు.

**మద్దూరు గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి**

మద్దూరు మండల కేంద్రంలో రూ. 30 కోట్ల నిధులతో చేపట్టే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం మద్దూరు పర్యటనలో భాగంగా ఆమె మండల కేంద్రానికి సమీపంలో గురుకుల పాఠశాల /కళాశాల నిర్మాణానికి గుర్తించిన 3 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదని అధికారులను ప్రశ్నించారు. స్పందించిన అధికారులు ముందుగా అనుకున్న ప్లాన్ కంటే కొంచెం మార్పు చేయడం జరిగిందని, ఆ స్థలంలో వెనక పైపు ఉన్న ఓ ప్రార్థన మందిరాన్ని ముందు వైపు నిర్మించడం జరుగుతుందని, అలాగే సాయిల్ ( నేల) పరీక్ష చేయిస్తున్నామని, రెండు రోజులుగా వర్షం కురుస్తున్నందున పనులు ఇంకా ప్రారంభించలేదని నిర్మాణ పనులు పొందిన కంపెనీ నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ఇసుక కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నా రవాణా లో కొంత జాప్యం జరుగుతోందని కంపెనీ నిర్వాకుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. స్పందించిన కలెక్టర్ స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి ఇసుక రవాణా కు ఆటంకం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి అక్కడ కొనసాగుతున్న భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ను పర్యవేక్షించారు.

## పుట్టినింటికి దూరమయ్యాను అత్తగారింట్లో అడుగు పెట్టించండి

అమ్మా నాన్నని కోల్పోయి అనాధగా గిరిజన బిడ్డ
పెండ్లి కుదిరింది ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు
చిన్నపుడు తల్లిదండ్రులు కాలం చేస్తే ఆశ్రమ పాఠశాలలో విద్య
మండలంలోని సభవత్ తండా గ్రామం మెగావత్ సంగీత వేదన



**సంస్థాన్ నారాయణపుర్, మే 27( సూర్య ప్రతినిధి):** చిన్నతనంలోనే అమ్మా నాన్నను కోల్పోయి ఆనాధగా మారిన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని సభావత్ తండా గ్రామానికి చెందిన మెగావత్ సంగీత తల్లిదండ్రులు దేవ్.జి,సరోజ చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు సంగీత ఆర్థిక సహాయా సహకారలతో అనాధగా మారి ఆశ్రమంలో విద్యను అభ్యసించి నేడు ఎదో ఒక కొలువుకోసం ప్రయత్నాలు చేస్తూ ఉన్నది.ఆ గిరిజన బిడ్డ పెళ్లి కుదిరే సమయానికి పెళ్లి ఖర్చులకు డబ్బులు లేని నిరుపేద కావడంతో ఆర్థిక సహాయల కోసం ఎదురు చూస్తూ ఉన్నది.సంగీత మాట్లాడుతూ ఎలక్షన్ సమయాలలో లక్షలు లక్షలు ఖర్చులు చేసే రాజకీయ నాయకులు నాలాంటి ఆడబిడ్డ పెళ్లికి మీలాంటి వారి సహాయ సహకారాలు అందిస్తే నేను చిన్నప్పుడే పుట్టినింటికి దూరమయ్యాను. మీరు సహాయం చేస్తే అత్తగారింట్లో అడుగుపెట్టి అనాధ అనే పదాన్ని తీసేయోచ్చని వేడుకుంటున్నాను.నా పెళ్లి కూడా ఈనెల 31వ తేదీన వివాహం జరగబోతుంది సమయం కూడా లేనియెడన నా పెళ్ళికి తమ శక్తి కొలది హార్దిక సహాయ సహకారాలు అందించగలరని మనవి చేస్తూ వేడుకుంటున్న.

## ముత్యాలమ్మ తల్లని దర్శించుకున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజుస్వామి
- అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే జే.సి. అస్మిత్ రెడ్డి






**గుంతకలు, మే 27( సూర్య ప్రతినిధి ):** మండల పరిధిలోని జి కొట్టాల గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ దేవాలయాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు . మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు. అనంతరం తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అమ్మవారి ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. అంతేకాక తాడిపత్రి నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు.

## బీసీలలో చైతన్యం కోసం “గ్రామ బాట”

శంషాబాద్‌లో మాస్ సమాఖ్య సమావేశం




**శంషాబాద్, మే 27 (సూర్య ప్రతినిధి):** బీసీ కులాలలో చైతన్యం సృష్టించేందుకు మన ఆలోచన సాధన సమితి (మాస్) చేపట్టిన గ్రామ బాట కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన పొందుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని శంషాబాద్, పద్మావతి ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంతంగి విఠలయ్య గౌడ్ అధ్యక్షతన, రాళ్లబండ పవన్ కుమార్ అధ్యర్యంలో మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు, గడ్డం నరసింహ గౌడ్ తో పాటు పలువురు నాయకులు, ఉద్యమకారులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీలలో రాజకీయ, సామాజిక చైతన్యం పెంచడం ద్వారా సమానత్వం కోసం ఉద్యమం కొనసాగుతుందన్నారు. గ్రామస్థాయిలో బీసీల సమస్యలపై చర్చలు జరిపి, ప్రభుత్వానికి నివేదికల రూపంలో సమర్పించనున్నట్లు తెలియజేశారు. “మాస్” చేపట్టిన గ్రామ బాట కార్యక్రమం గ్రామాలలో చైతన్యవంతమైన ఉద్యమానికి దారితీస్తుందని, తద్వారా బీసీల సంక్షేమం సాధ్యమవుతుందని వారు అన్నారు. సమావేశానికి హాజరైన చేవెళ్ల ప్రసాద్, పంతులు చెన్నయ్య, సిద్దులు, రమేశ్వరయ్య, మనోజ్ ముదిరాజ్, దనరాజ్ యాదవ్, అశోక్ రజక, బాల మల్లేష్, గణేష్, అక్కి నర్సింహులు, నేరరెళ్ల దేవేందర్, ఆవుల వెంకట్ యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, పెద్దవురా బ్రహ్మయ్య, నాంపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




**సంస్థాన్ నారాయణపూర్, మే 27( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మదాబాద్ గ్రామంలో రైతువేదిక నందు వానకాలం సాగు సమాయత్తం పై తగు సూచనలు సలహాలు ఇవ్వడానికి రాజేంద్రనగర్ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలు మన రైతు వేదికకు వచ్చారు, రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అమరేందర్, అగ్రికల్చర్ ఏఈ శివకుమార్ ,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లబోతు సురేష్, సీనియర్ నాయకులు మునగాల దామోదర్ రెడ్డి, మునగాల సత్తిరెడ్డి, ముత్యాల చంద్రయ్య గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరిహద్దు భద్రతకు జవాన్ - ఆహార భద్రతకు కిసాన్

దేశ రక్షణలో జవాన్, దేశ పోషణలో కిసాన్
ఒకరిది భూమి కోసం సాహసం, మరొకరిది భూమితో సహవాసం
సైనికుడు సరిహద్దుల్లో విపత్కర పరిస్థితుల్లో అయినవారిని ఆత్మీయులను వదిలి శత్రువులపై నిరంతరం యుద్ధం చేస్తే ..
రైతు పుడమి ఒడిలో ప్రకృతి బడిలో విత్తనాలనే అక్షరాలతో స్వేదం విడిచి సాగు యుద్ధం సాగిస్తాడు. దేశానికి నిస్వార్థంగా సేవ చేసే ఈ ఇద్దరి ప్రస్థానం అందరికి ఎంతో గర్వకారణం
ఆపరేషన్ సింధూర్ - సలాం సైనికా



అనంతపూర్, మే 27( సూర్య ప్రతినిధి ):
ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్ర మూకలను మట్టు పెట్టింది. ఈ ఆపరేషన్ లో మురళి నాయక్ లాంటి జవాన్లు ప్రాణాలను పణంగా పెట్టి, దేశభద్రత కోసం పోరాడిన విధానం చేసిన త్యాగం మాటల్లో చెప్పలేనిది. ఇంకా ఎంతో మంది మహిళ సైనికులు కూడా యుద్ధ భూమిలో వారి తెగువను చూపిస్తున్నారు వీరందరి ధైర్య సాహసాలు ఎందరికో స్ఫూర్తి దాయకం ఇలాటి ఎన్నో సందర్భాల్లో, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినా కూడా దేశ రక్షణ కోసం ముందుండి నిలబడే ఒకే ఒక్కరు సైనికులు

**జవాన్ %-% సరిహద్దుల సంరక్షకుడు**

సైనికుడి జీవితం త్యాగానికి, క్రమశిక్షణకు నిదర్శనం, వున్న వూరినీ అయిన వారిని అందర్నీ వదిలేసి దేశ రక్షణకు ముందుండి. ఎండకు వానాకు మంచుకు తట్టుకుని ఎన్ని కఠోర పరిస్థితులు వచ్చినా యుద్ధం వచ్చినా వెనక్కి తగ్గకుండా దేశపు ప్రతి అంగుళాన్ని కాపాడేందుకు నిద్రలేని రాత్రులు గడుపుతూ. దేశ భద్రత కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యాగం చేసే ధైర్య వంతుడు జవాన్

**కిసాన్ - దేశానికే అన్న ప్రధాత**

రైతు దేశ ప్రజల కడుపు నింపే దేవుడు. అతని చేతుల్లోనే అందరి జీవితం, అతడు స్వేదం చిందించి సేద్యం చేస్తేనే అందరికి ఆహారం. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు,పెరిగిన పెట్టుబడి ఖర్చులు, ధరల లేమి లాంటి ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ, దేశానికి ఆహారాన్ని అందించేందుకు రైతు నిత్యం కృషి చేస్తాడు. అతని శ్రమకి వెలకట్టలేము


**జవాన్ %-% కిసాన్: దేశానికి మూల స్తంభాలు**

సైనికుడు లేకపోతే దేశం శత్రువుల ఆక్రమణలోకి వెళు తుంది. అన్నదాత లేకపోతే ప్రజలు ఆకలితో అలమటించాల్సి పరిస్థితి. ఒకరు దేశానికి రక్షణ గోడగా నిలిస్తే, మరొకరు దేశానికి కావలసిన ఆహారాన్ని అందిస్తాడు. ఇద్దరూ దేశానికి వెలకట్టలేని సంపద వారిని గౌరవించుకోవడం, వారి పట్ల బాధ్యతగా ఉండడం అందరి కర్తవ్యం

**వారి పట్ల సమాజ బాధ్యత**

దేశం వీరి మీద ఆధార పడినప్పుడు , దేశం కోసం వీరు ఎంతో చేస్తున్నపుడు, అందరూ కూడా వారి పట్ల బాధ్యతగా ఉండాలి. జవాన్లకు గౌరవం ఇవ్వడం, వారికి ఆర్థిక భరోసాను, భద్రతను కల్పించడం, వారి ఆస్తులకు రక్షణ కల్పించడం, వారి కుటుంబాలకు భరోసానివ్వడం,పింఛన్లు లాంటివి వారి త్యాగాలకు కొంతమేర అయినా ఉపశమనం కల్పిస్తాయి

రైతులను గౌరవించడం, వారికి ఆర్థిక భద్రత, పంటలకు మద్దతు ధరలు, రైతు భీమాలు, ప్రభుత్వ రాయితీలు కల్పించడం, రైతులకు పింఛన్లు ఇవ్వడం, రైతు కుటుంబాలకు భరోసా కల్పించడం వంటివి రైతుల ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తాయి ఇవన్నీ సమాజంగా, ప్రభుత్వంగా అందరూ కలసి చేయాల్సిన కనీస బాధ్యత
జై జవాన్, జై కిసాన్ - నినాదం మాత్రమే కాదు అది భారతదేశపు విధానం, వారి పట్ల దేశ ప్రజలకు వున్న అభిమానం



జవాన్, జై కిసాన్
అజయ్ కుమార్

## చైతన్యపురి అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి %-% కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా



**ఎల్బీనగర్, మే 27 (సూర్య ప్రతినిధి):** చైతన్యపురి డివిజన్‌లో సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల కోసం సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు జీహెచ్ఎంసి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ (ఐఏఎస్) ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనపై పలు అంశాలు లేవనెత్తారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉన్నందున కొత్త కార్మికులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. పార్కుల అభివృద్ధికి, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. సిఆర్ఎంపి పథకం కింద బాబు కాంప్లెక్స్ రోడ్, లక్ష్మీ నరసింహ కాలనీ మెయిన్ రోడ్, ప్రభాత్‌నగర్ రోడ్లకు సంబంధించిన ఫైళ్లు రాష్ట్ర ప్రభుత్వానికి పంపి ఆరు నెలలు అయినప్పటికీ అమలు రాలేదని, వాటికి త్వరితగతిన చర్యలు తీసుకుని పనులు ప్రారంభించాలని మేయర్‌కు సూచించారు.

## పూజల పేరుతో మహిళను మోసగించిన పూజారి పరారీలో నిందితుడు సాయిరాజ్

**నాగోల్, మే 27 (సూర్య ప్రతినిధి ):** పూజల పేరుతో ఓ మహిళను మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగోల్‌కు చెందిన “శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జ్యోతిష్యాలయం” పేరుతో పనిచేస్తున్న పూజారి సాయిరాజ్ మహిళను నమ్మించి లక్షల్లో మోసం చేసినట్లు తెలుస్తోంది. బాధితురాలికి కుటుంబ సమస్యలు తీర్చిపెట్టుతానని నమ్మబలికిన పూజారి, పూజలు చేయాల్సిన అవసరం ఉందని చెబుతూ ఆమె నుండి రూ.32,000 నగదు, 5 తులాల బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అనంతరం తప్పించుకొని పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలు నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సాయిరాజ్‌పై బిఎన్ఎస్ సెక్షన్లు 316(2), 318(4) కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈ లేడి...కిలేడీ..

**నల్గొండ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన సరిత డిగ్రీ వరకు చదువుకుంది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన సరిత ఇతరులను మోసాలు చేయడం అలవాటయింది. హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ తదితర పట్టణాల్లో అద్దె ఇంట్లో ఉంటూ సమీప మహిళలతో పరిచయం పెంచుకునేది. అదును చూసి వారి సెల్ ఫోన్లు కొట్టేసేది. ఇటీవల ఓ యువకుడిని డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు డబ్బులు ఇవ్వకుంటే చంపుతానని బెదిరించింది. దీంతో ఆ యువకుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. అయితే.. పోలీసుల విచారణలో దిమ్మతిరేగే వాస్తవాలు వెల్లడయ్యాయి.. సరిత చేస్తున్న దందాలు చూసి పోలీసులే షాక్ అయ్యారు.తాను ట్రైనింగ్ ఐఏఎస్ అధికారినంటూ మాయ మాటలు.. పురుషులకు వలపు వలవేసి దోచేసేది. పలువురు యువకులను ట్రాప్ చేసి తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేసింది. తరచూ మకాం మారుస్తూ స్నేహంగా నటిస్తూ డబ్బులు తీసుకోవడం, విలువైన సెల్ ఫోన్ లు కొట్టేయడం.. ఆ తర్వాత మరోచోటికి మకాం మార్చేదని పోలీసులు విచారణలో తేలింది.ఓ చోట ఏఎస్పీ కూతురునని.. రేడియాలజిస్ట్ డాక్టర్ అంటూ మాయ మాటలు చెప్పింది. ఏడాది క్రితం నార్కట్ పల్లిలో ఓ వైద్యున్ని బ్లాక్ మెయిల్ చేసి ఐదు లక్షలు వసూలు చేసింది. కలెక్టర్ అయ్యానంటూ అమాయకులను బురిడీ కొట్టించి బుట్టలో వేసుకుందని పోలీసులు వెల్లడించారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం పరిపాటిగా మారింది

ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ :** ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిరంజన్ రెడ్డి కోరారు.

# పరగడుపున వేపాకులు తింటే.. ఈ అద్భుతాలు జరుగుతాయ్!

వేపాకు.. ఆయుర్వేదంలో ఇదో అద్భుత సంజీవని .. సర్వరోగ నివారణిగా పరిగణిస్తారు. వేప ఆకు ప్రయోజనాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. కానీ, వేపాకుల్లో యాంటి ఇన్ఫ్లమేటరీ, యాంటి హైపర్ గ్లైసెమిక్, యాంటి అల్సర్, యాంటి మలేరియల్, యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్, యాంటి ఆక్సిడెంట్, యాంటి మ్యుటాజెనిక్, యాంటి కార్సినోజెనిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయని ఆయుర్వే ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేపలో విటమిన్-ఎ, సి, కెరొటినాయిడ్స్, లినోలియిక్, ఒలియిక్ లాంటి సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. పరగడుపున వేపాకులు తినడం వల్ల లివర్ డీటాక్స్ అవుతుంది. ఆర్థరైటిస్ సమస్య నుంచి విముక్తి పొందేందుకు వేపాకులు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. వేపాకులు నమిలి తినడం వల్ల శరీరం మెటబోలిజం మెరుగుపడుతుంది. ఆకలి క్రమబద్ధీకరణ అవుతుంది. బరువు నియంత్రణకు దోహదపడుతుంది. వేప ఆకుల సారాన్ని ప్రతిరోజూ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల ఎన్నో రకాల అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. వేపాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే వీటిలో యాంటీ మైక్రో బయల్ లక్షణాలు కూడా ఎక్కువ. వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని ఈ వేపాకుల రసం శరీరానికి అందిస్తుంది. డయాబెటిస్ రోగులకు వేపాకులు చాలా మంచివి. బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. వేపాకులు తినడం వల్ల గ్యాస్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు క్రమంగా దూరమవుతాయి. రోజూ పరగడుపున వేపాకులు తినడం వల్ల ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సంక్రమణ వ్యాధుల ముప్పు తొలగిస్తుంది. వేపాకుల్లో ఉండే పోషకాలతో నాడీ వ్యవస్థ రిలాక్స్ అవుతుంది. మెదడుకు ఉపశమనం కలుగుతుంది. వేపాకులను ప్రతిరోజూ నమలడం వల్ల నోరు పరిశుభ్రంగా మారుతుంది. పరగడుపున



వేపాకులు తినడం వల్ల సెలైవా ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో నోట్లో బ్యాక్టీరియా ఉండదు. కేవిటీ సమస్య పోతుంది. వేపాకుల్లో చేదు సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలోని టాక్సిన్స్, మలినాలను బయటకు పంపేందుకు సహాయపడతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. వేపాకులు తినడం వల్ల శరీరంలోపల ఉండే విష పదార్థాలు శుభ్రమౌతాయి. వేపాకులు తినడం వల్ల కొన్ని రోజుల్లోనే చర్మం నిగారింపు వస్తుంది. పింపుల్స్ సమస్య ఎక్కువగా ఉన్నవారికి ఇది చాలా మంచిది.

# వంటల్లో ఎండు కొబ్బరి వాడుతున్నారా?



దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. దాదాపు ప్రతి ఇంటికి వంట గదిలో కొబ్బరి ఉంటుంది. ముఖ్యంగా దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండు కొబ్బరి ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. ఇందులో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మెదడు పనితీరు, పేగు ఆరోగ్యం, హార్మోన్లు, రోగనిరోధక శక్తికి సహాయపడతాయి. దీని వినియోగం అధిక కేలరీలు, సంతృప్త కొవ్వు వంటి ప్రమాదాలను నివారిస్తుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. అదనంగా, కొబ్బరి ఆరోగ్యకరమైన కొవ్వుకు మంచి మూలం. లారిక్ యాసిడ్ వంటి ఫైబర్ పేగు చలనశీలతను మెరుగు పరుస్తుంది. రాగి, సెలీనియం, జింక్ వంటి ఖనిజాలు వృద్ధాప్యంలో వచ్చే వాపు, వ్యాధులను తొలగించడంలో సహాయపడతాయి. మెదడు, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు కు ప్రత్యామ్నాయ శక్తి వనరు. లారిక్ ఆమ్లం తేలికపాటి యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. మొత్తం న్యూరోఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో సహా యపడుతుంది. తక్కువ కార్బ్ లేదా మానసిక స్పష్టత కలిగిన వారు కొబ్బరి తప్పనిసరిగా తినాలి. జీర్ణక్రియకు సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను స్థిరీకరిస్తుంది. కొవ్వు ఆక్సీకరణను పెంచుతుంది. నెమ్మదిగా ప్రేగు కదలికలు, తక్కువ చక్కెర స్థాయిల నియంత్రణకు సహాయపడుతుంది. ఎండు కొబ్బరి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. కొవ్వు పదార్థం టెస్టోస్టెరాన్, కార్టిసాల్, ఈస్ట్రోజెన్ సమతుల్యతను కాపాడుకునే స్టెరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది.

# ఈ జ్యూస్ తాగితే బోలెడన్నీ బెనిఫిట్స్




బీట్‌రూట్ జ్యూస్.. ఇది ఒక అద్భుతమైన ఆరోగ్య నిధి. బీట్‌రూట్‌లో ఉండే పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. బీట్‌రూట్‌లో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అంతేకాదు..బీట్‌రూట్‌లోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి.. ఆరోగ్యంగా, మెరిసే అందంతో కనిపించేలా చేయడానికి సహాయపడతాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను విశాలం చేసి, రక్తపోటును తగ్గించడానికి సహాయపడతాయి. ఇది గుండె జబ్బులను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బీటాసైనిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను తొలగిస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, మెరిసిపోయేలా చేస్తుంది. ఇందులో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో ఉండే పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. బీట్‌రూట్‌లో బీటైన్ అనే పోషకం ఉంటుంది. ఇది కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తహీనత, జీర్ణ సమస్యలు, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యల నివారణలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే సహజ చక్కెరలు రోజంతా ఉత్సాహంగా ఉంచుతాయి. బీట్‌రూట్ జ్యూస్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. బీట్‌రూట్‌లో ఐరన్ ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడానికి సహాయపడుతుంది. రక్తహీనతను నివారిస్తుంది.

# గుప్పెడు పల్లీలు తింటే చాలు.. లెక్కకు మించి లాభాలు..!

పల్లీలు.. దాదాపు అందరికీ ఇష్టమైన స్నాక్ ఐటమ్. ఎక్కువగా ప్రయాణ సమయాల్లో చాలా మంది వీటిని ఇష్టంగా తింటూ ఉంటారు.. ప్రశాంతమైన సాయంత్రం వేళల్లో కూడా కొందరు పల్లీలను వేయించుకుని, ఉడికించుకుని తింటూ ఉంటారు. పల్లీలతో కూడా వెరైటీ వంటకాలు చాలానే తయారు చేస్తుంటారు. అయితే, పల్లీలు కేవలం టైమ్‌పాస్ స్నాక్ ఐటమ్‌గానే చూసే వాళ్లకు ఇదో షాకింగ్ న్యూస్..! ఎందుకంటే.. పల్లీలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాదు.. ఎంతో ఆరోగ్యకరమైనవి అంటున్నారు పోషకాహార నిపుణులు. నిజం చెప్పాలంటే..ఖరీదైన కాజు, బాదం, పిస్తాల్లో ఉండే పోషకాలు పల్లీల్లో కూడా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ గుప్పెడు పల్లీలు తినటం వల్ల మీరు ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. కరోనా అనంతరం ప్రజల్లో ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది ఆరోగ్యానికి అవసరమైన ఆహారాలపై ఎక్కువగా దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా పండ్లు, కూరగాయలతో పాటు నట్స్, సీడ్స్, డ్రైఫ్రూట్స్‌ని కూడా ఎక్కువగా తీసుకుంటున్నారు. బాదం, పిస్తా వంటి ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌కి బదులుగా తక్కువ ధరకు లభించే పల్లీలు తింటే అంతే ప్రయోజనం అంటున్నారు నిపుణులు. సరైన మోతాదులో ప్రతినిత్యం పల్లీలు తినటం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని చెబుతున్నారు. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ని కరిగించడంలో పల్లీలు అద్భుతంగా సహాయపడతాయి. గుండె ఆరోగ్యంగా పని చేయడానికి, ముఖ్యంగా గుండె ధమనుల్లో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో పల్లీలు సహాయం చేస్తాయి. ఫలితంగా గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పల్లీలు తినటం వల్ల ట్రిప్టోఫాన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది తరచుగా హ్యాపీ హార్మోన్ అని పిలువబడే సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. నిరాశను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. జింక్ పుష్కలంగా ఉండే వేరుశెనగలు తినటం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధిని నివారిస్తుంది. పల్లీలల్లో విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. దీన్ని వల్ల మెదడు చురుగ్గా ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి చిన్నపిల్లలు, పెద్దలు పల్లీలను తినడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది. గర్భిణులు నిత్యం పల్లీలు తీసుకుంటే అవసరమైన పోషకాలు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి పల్లీలను ఆహారంలో భాగం చేసుకోండి. కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి వంటి సమస్యలతో బాధపడే వారు పల్లీలు తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది.









## నా తొలి ముద్దు జీవితాంతం గుర్తు పెట్టుకుంటా

అక్కినేని మూడో తరం వారసుడు నాగ చైతన్య ఎంత రిజర్వ్ డ్ గా ఉంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన పెద్దగా వివాదాలలో తలదూర్చడు. సమంతని ప్రేమించి పెళ్లి చేసుకొని ఆ తర్వాత కొన్ని కారణాల వలన విడిపోయి హాట్ టాపిక్ అయ్యాడు. అయితే గత ఏడాది చైతూ..టాలీవుడ్ హీరోయిన్ శోభితని వివాహం చేసుకున్నాడు. వీరి వివాహాన్ని అక్కినేని ఫ్యామిలీ అట్టహాసంగా నిర్వహించింది. ప్రస్తుతం శోభిత, చైతూ తమ సినిమాలతో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే నాగ చైతన్య తన తొలి ముద్దు ఎవరికీ ఇచ్చాడో ఓ షో ద్వారా తెలియజేస్తూ అందరికి షాక్ ఇచ్చారు. ఇటీవల రానా షోకు వెళ్లిన నాగ చైతన్య తన తొలి ముద్దు ఎవరికి ఇచ్చిన విషయాన్ని రివీల్ చేశాడు. తన తొలి ముద్దు అనుభవం గురించి సిగ్గుపడుతూ.. స్టన్నింగ్ సమాధానం చెప్పాడు. మొదటి ముద్దు ఎప్పుడు.? ఎవరికి పెట్టావో గుర్తుందా..? అని రానా అడిగిన ప్రశ్నకు నాగ చైతన్య సమాధానం ఇస్తూ.. తొమ్మిదో తరగతిలోనే ఓ అమ్మాయికి మొదటి ముద్దు ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య రివీల్ చేశాడు. ఆ ముద్దు తన జీవితమంతా పని చేసిందని చెబుతూ కాస్త ఎమోషనల్ అయ్యాడు. ఇక గతంలో ఓ అభిమాని తన దగ్గరకు వచ్చి సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా తనకు మర్చిపోలేని జ్ఞాపకం అని చెప్పుకొచ్చాడు నాగ చైతన్య. నాగ చైతన్య చేసిన ఈ కామెంట్సే ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక శోభితని వివాహం చేసుకున్నప్పటి నుండి చైతూ తన లైఫ్‌ని సరదాగా గడుపుతున్నాడు. ఎప్పుడు బయట కనిపించినా.. వాళ్ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. ఇటీవల ఈ జంట మీడియా కంట పడింది. హైదరాబాద్ విమానాశ్రయంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో మళ్లీ చర్చలు మొదలయ్యాయి. శోభిత పుట్టినరోజు దగ్గరపడుతున్న నేపథ్యంలో, ఈ సారి వీళ్లిద్దరు కలిసి హాలిడే ట్రిప్‌కి వెళ్తున్నారనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఏది ఏమైన చైతూ ఇప్పుడు చాలా జోష్‌లో కనిపిస్తున్నాడనే చర్చ మొదలైంది.

## 8 సినిమాలు చేస్తే 7అట్టర్ ఫ్లాప్ అయ్యాయి

సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా. అందంలో ఈ అమ్మడు అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. ఇంతకూ ఆమె ఎవరో కాదు టాలీవుడ్ బాపు బొమ్మ ప్రణీత సుభాష్. తన క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రణీత సుభాష్ కు మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసి మెప్పించింది.
హీరోయిన్ గా అనుకున్నంత గుర్తింపు సొంతం చేసుకోలేదు. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా సినిమాలు చేసింది. అయినా కూడా అంతగా సక్సెస్ సాధించలేదు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన అత్తారింటికి దారేది సినిమాతో భారీ హిట్ అందుకుంది. కానీ అంతగా అవకాశాలు రాలేదు. తెలుగులో ఏం పిల్లో ఏం పిల్లడో, బావ, అత్తారింటికి దారేది, పాండవులు పాండవులు తుమ్మెద, రభస, డైనమైట్, హలో గురు ప్రేమకోసమే, బ్రహ్మోత్సవం సినిమాల్లో నటించింది. ఇక కెరీర్ పీక్ లో ఉండగానే.. పెళ్లి చేసుకొని సినిమాలకు దూరం అయ్యింది. ఇద్దరు పిల్లలు పుట్టినా కూడా అందంతో కుర్రాళ్లను కవ్విస్తుంది.





## మంచు విష్ణు కన్నప్ప.. శ్రీకాళహస్తి సాంగ్ ప్రోమో వచ్చేసింది!

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కించిన చిత్రం కన్నప్ప. ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చేనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఈ సినిమా ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ శ్రీకాళ హస్తి అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈనెల 28న ఈ పాటను రిలీజ్ చేస్తామని వెల్లడించారు. తాజాగా ఈ సాంగ్‌కు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ భక్తి గీతాన్ని విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా పాడారు. ఈ పాటకు స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందించారు. ఆధ్యాత్మికంగా ఈ పాట ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## రూ. 20 కోట్లు డిమాండ్ చేసిన దీపికా..

### త్రిప్తికి ఎంత ఇస్తున్నారంటే?

త్రిప్తి డిమ్రీ 'యానిమల్'సినిమాకు ముందు ఈ బ్యూటీ ఎవరనేది పెద్దగా తెలియదు. కానీ ఆ ఒక్క సినిమాతో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందు కొన్ని సినిమాల్లో నటించినా..అవేవి త్రిప్తికి గుర్తింపుని తెచ్చిపెట్టలేదు. కానీ సందీప్ రెడ్డి తెరకెక్కించిన యానిమల్‌లో అందాల ఆరబోసి ఓవర్‌నైట్ స్టార్‌గా మారింది. ఆ తర్వాత త్రిప్తికి వరుస చాన్స్‌లు వచ్చాయి. అయితే చాలా కాలం తర్వాత మళ్లీ త్రిప్తి పేరు నెట్టింట్లో వైరల్ అవుతుంది. దానికి కారణం మళ్లీ సందీప్ రెడ్డినే. ప్రభాస్‌తో ఆయన తెరకెక్కించబోతున్న 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తిని హీరోయిన్‌గా తీసుకున్నాడు. ఈ విషయాన్ని తాజాగా అధికారికంగా ప్రకటించడంతో త్రిప్తి పేరు ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రభాస్‌తో సందీప్ తెరకెక్కించే 'స్పిరిట్'లో దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటించాల్సింది. ఈ మేరకు సందీప్ కూడా ఆమెకు కథ చెప్పి ఒప్పించినట్లు వార్తలు కూడా వచ్చాయి. అయితే తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ ఆమెను పక్కకు పెట్టి త్రిప్తికి చాన్స్ ఇచ్చాడు. దీపికా పదుకొణె పెట్టిన కండీషన్స్ నచ్చకపోవడంతోనే సందీప్ ఆమెను తప్పించాడని వార్తలు వస్తున్నాయి. కానీ ఈ చిత్రంలో ఎక్స్‌ఫోజింగ్ ఎక్కువగా ఉందని, అది నచ్చకనే దీపికానే తప్పుకున్నట్లు బాలీవుడ్ మీడియా ప్రచారం చేస్తుంది. అంతేకాదు 'స్పిరిట్' కథను లీక్ చేస్తూ.. సందీప్‌ని కించపరిచేలా బాలీవుడ్ మీడియా వార్తలు ప్రసారం చేస్తోంది. స్పిరిట్ చిత్రంలో ప్రభాస్‌కి జోడీగా దీపికా అయితేనే బాగుంటుందని భావించాడు సందీప్. తొలుత ఆమెకే ఈ కథను వినిపించాడట. ఆమె కూడా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెమ్యునరేషన్ విషయంలో మాత్రం 'తగ్గేదే లే' అన్నట్లుగా వ్యవహరించారట. రూ. 20 కోట్ల పారితోషికం ఇస్తేనే నటిస్తానని చెప్పిందట. అంతేకాదు టైమింగ్స్ విషయంలోనూ కండీషన్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇంట్లో చిన్న పాప ఉండడం కారణంగా ఎక్కువ గంటలు పని చేయలేనని చెప్పిందట.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.